# నేటి నిజం

website2:www.netinijam.com

తెలుగు దినపత్రిక

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 19-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 268 పేజీలు:6 వెల: రూ.1/-


## కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ కన్నుమూశారు



కోయంబత్తురుజూలై 18(ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. బెంగళూరులోని బెర్లిన్స్ చారిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని చాందీ కుమారుడు చాందీ ఊమెన్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. చాందీ మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు.. ఆయన ఇకలేరన్న వార్తతో వీరాభిమానులు, కార్యకర్తలు కన్నీరుమున్నీరవుతున్నారు. అభిమాన నాయకుడ్ని చూడటానికి చారిటీ ఆస్పత్రికి అభిమానులు, నేతలు తరలివస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యనేతలు.. ఊమెన్ చాందీ మృతికి నివాళులు అర్పిస్తున్నారు.

### ఒకే నియోజకవర్గం నుంచి 12 సార్లు..

కాగా.. 1943 అక్టోబర్ 31న కేరళలో ఊమెన్‌చాందీ జన్మించారు. ఈయనకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. 1970లో మొదటిసారి పూతుపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మొత్తం 12 సార్లు ఎమ్మెల్యేగా పూతుపల్లి నుంచే గెలిచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చాందీ.. నిజాయితీ, నిబద్ధతతో విశ్వాసపాత్రుడిగా నిలవడంతో కాంగ్రెస్ అధిష్టానం.. రెండుసార్లు కేరళ ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టింది. 2004 నుంచి 2006 వరకు ఒకసారి.. 2011 నుంచి 2016 వరకు రెండోసారి కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2006 నుంచి 2011 వరకు కేరళ ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్నారు. 2018 నుంచి ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. అంతేకాదు.. కె. కరుణాకరన్, ఏకే ఆంటోని హయాంలో ఆర్థిక శాఖమంత్రిగా, హోం మంత్రిగా, కార్మికశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. రాష్ట్ర ప్రజలతో మొదట్నుంచీ మంచి అనుబంధం ఉన్న మాస్ లీడర్ అని కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నాయి.

రాజకీయ కురువృద్ధుడిగా, విశ్వాసపాత్రుడిగా, పార్టీలో కీలక నేతగా పేరొందారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత 2018లో ఏపీ వ్యవహారాల ఇంచార్జ్‌గా పనిచేశారు. ప్రజాసేవకు గానూ ఐక్యరాజ్యసమితి నుంచి అవార్డు అందుకున్న ఏకైక భారతీయ సీఎం చాందీనే కావడం విశేషమని చెప్పుకోవచ్చు.

## తెలంగాణలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

### -21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. వచ్చే నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో.తెలంగాణకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు.. 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగింది.

### భారీ నుంచి అతి భారీ వర్షాలు..

కాగా.. జగిత్యాల, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, జనగాం, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, సిరిసిల్ల, పెద్దపల్లి, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఇక బుధవారం కూడా తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో రాగల 48 గంటల్లో ఒక అవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం వాయవ్య బంగాళాఖాతంలోని ఒడిసా– పశ్చిమ బెంగాల్ తీరాల్లో ఉన్న ఆవర్తనం ప్రభావం వల్ల ఒడిసా– పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ప్రాంతాల్లో అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని వెల్లడించింది.

### ఎక్కడ చూసినా వర్షాలే..!

ఇదిలా ఉంటే.. కామారెడ్డి జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. కామారెడ్డితో పాటు తాడ్వాయి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, బిక్కనూర్, సదాశివనగర్ మండలాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు.. కొమరం భీం జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షంతో శ్రీరాంపూర్, ఇందారం, మందమర్రి, ఆర్కేపీ, ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచింది.

## విద్యా రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్ , జులై 18: రాష్ట్రంలో విద్యా రంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ ముందజలో ఉందని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామంలో రూ.3.80 కోట్లతో నిర్మించిన కేజీబీవీ బాలికల పాఠశాల భవనాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు.

కేజీబీవీ ఏర్పాటు చేయడంతో పేద విద్యార్థినులకు మెరుగైన విద్య అందుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఆధునిక వసతులతో రూ.3.80 కోట్లతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కేజీ టు పీజీ అమలులో భాగంగా ప్రభుత్వం కేజీబీవీలను ప్రారంభించి బాలికలకు మెరుగైన విద్యనందిస్తుందని తెలపారు. సకల సౌకర్యాలతో భవన నిర్మాణం చేపడుతుండడంతో విద్యార్థినుల, ఉపాధ్యాయుల సమస్యలు తొలగిపోనున్నాయి.

నేటి కందం– నేటికి అందం

కం॥ ఆకాశమార్గ మందున
నాకల దప్పులను బొప్పి - యాత్రీయులకూ
చేకూర్చుచు సౌఖ్యములను
తోకువ నిడు సేవకజన దినమును దలతున్॥



–రాధశ్రీ

(జులై 19 విమానయాన సిబ్బంది దినోత్సవం,,,) సెల్:9494481210

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం..మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్, జులై 18:శాంతి భద్రతల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర పర్యవేక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో పోలీస్ అధికారులతో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన చాంబర్‌లో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తన అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కోటి యాభై లక్షలు రూపాయలు కేటాయించినట్టు చెప్పారు. వంద మంది పోలీసులు చేయగల పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుందని అన్నారు. దేశంలోనే అత్యధిక కెమెరాలను ఏర్పాటు చేసిన నగరంగా హైదరాబాద్ కు గుర్తింపు ఉన్నదని పేర్కొన్నారు .నగరంలోనే అత్యధిక సీసీ కెమెరాలను సనత్‌నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నూటికి నూరు శాతం సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాల పనితీరును కూడా తరచూ పర్యవేక్షిస్తుండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ గజారావు భూపాల్, ఐటీ విభాగం ఏసీపీ చాంద్ పాషా, ఇన్‌స్పెక్టర్ విశాల్, ఉత్తర మండలం డీసీపీ చందనదీప్తి, ఏసీపీలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు

### -యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కళాశాలల్లో అవసరమైన నూతన భవనాలు, అదనపు గదులు, టాయిలెట్ల నిర్మాణం కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినా సకాలంలో పనులు పూర్తి చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఇంటర్మీడియట్ విద్య పై సమీక్ష నిర్వహించారు. విద్యా సంవత్సరం ఆరంభం నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పూర్తి కాకపోవడంతో ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు సూచించారు. కళాశాల నిర్వహణ అవసరాలకోసం, ల్యాబ్‌ల ఆధునికీకరణ వంటి పనుల కోసం మరో రూ. 4 .43 కోట్లు మంజూరు చేశామని, వీటిని వెంటనే చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు ఇంకా పాఠ్యపుస్తకాలు అందకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాలను వివిధ జిల్లాలకు సరఫరా చేయడానికి కేవలం ఆర్టీసీ పైనే ఆధారపడకుండా ప్రైవేట్ ఆపరేటర్ల సహాయంతో శుక్రవారం నాటికి చేరేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశంలోనే ప్రప్రథమంగా ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అందిస్తున్న మన రాష్ట్రంలో ప్రవేశాల సంఖ్య తగ్గిందనే విషయంలో ఆరోపణలు వస్తున్నాయని, ఇది నిజం కాదని పేర్కొన్నారు. 119 జ్యోతిరావు పూలే పాఠశాలలను, 38 కెజిబివిలను, 2 గిరిజన గురుకులాలను ఇంటర్మీడియేట్ వరకు అప్ గ్రేడ్ చేశామన్నారు. వీటిలో కొంత మంది విద్యార్థులు చేరారని మంత్రి పేర్కొన్నారు. ప్రవేశాల తుది గడువు ఇంకా పూర్తి కాలేదని, గడువు ముగిసే నాటికి గత సంవత్సరంతో పోలిస్తే అధిక ప్రవేశాలు జరుగుతాయని మంత్రి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి జిల్లాల్లో ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మారుమూల జిల్లాల్లో అత్యధిక శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తుండగా అన్ని వనరులు ఉండి కూడా ఈ మూడు జిల్లాలు వెనుకబడి ఉండటం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్మీడియట్ విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, వివిధ జిల్లాల ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ లోకి అధునాతన ఫీచర్స్ కలిగిన న్యూ ఎక్స్టా వాహనం విడుదల



హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బేగంపేట్ లో నియోన్ హ్యుందై షోరూమ్ నందు అధునాతన ఫీచర్స్ కలిగిన న్యూ ఎక్స్టా వాహనాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ , యువ నాయకుడు ముఠా జయ సింహ మార్కెట్ లో కి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోన్ హ్యుందై మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, హ్యుందై నుంచి,మరియు షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు షోరూమ్ ఎండీ చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరకు అత్యాదునిక ఫీచర్స్ కలిగి ఉందన్నారు.

## ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే : వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, జులై 18: రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, తలకిందులుగా తపస్సు చేసినా ఒరిగేదేమీ లేదన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని బాదం సరోజిని దేవి కల్యాణ మండపంలో గ్రామ పంచాయతీల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎన్ఆర్ యువసేనతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాయని అన్నారు. ప్రతిపక్షాలు తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక చాడీలు, ఇతరత్రా కుట్రలను పన్నుతున్నారని ధ్వజమెత్తారు. వీరికి ఓటుతోనే సరైన సమాధానం చెప్పాల్సిన ఆసన్నమైందన్నారు. ఖిల్లా మండల రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, ఈసారి గులాబీ పార్టీకి మెజార్టీ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందన్నారు. సాగునీటి రాకతో పల్లెలన్నీ పచ్చబడ్డాయని తెలిపారు. గతంలో వలసలు వెళ్లిన వారు తిరిగొచ్చి వ్యవసాయం, ఇతర పనులు చేసుకుంటూ సంతోషకర జీవనం గడుపుతున్నారని చెప్పారు. ప్రతిఒక్కరూ వారి కాళ్ల మీద వాళ్లు నిలబడి ఆర్థిక స్వావలంబన సాధించాలన్నదే సీఎం కేసీఆర్‌తపన అన్నారు. మంచి పనులు చేస్తున్న సీఎం కేసీఆర్ సర్కారును ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గణప సముద్రాన్ని రిజర్వాయర్‌గా మార్చేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తామని, రైతులు, గ్రామస్తులు అధైర్యపడొద్దని మంత్రి అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆ పార్టీకి రైతులు బుద్ధి చెప్పాలి.. వాళ్లను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే: మంత్రి ఎర్రబెల్లి



జనగామ, జులై 18: కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగునీరు కాదు కదా, కనీసం తాగేందుకు కూడా నీళ్లు లేని దుస్థితి. కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావని పేర్కొన్నారు. రైతులకు ఉచిత కరెంట్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జనగామ పాలకుర్తిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించకపోవడం కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిదర్శనమని అన్నారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని చెప్పారు. ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ శ్రేణులకు, రైతులకు మంత్రి పిలుపునిచ్చారు. మూడు పంటలకు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా ? మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ? తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని వెల్లడించారు.

‘ కేసీఆర్ సీఎం అయ్యాకే రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం అనేక పథకాల అమలు అవుతున్నాయి. రైతుల కోసం ఇంతగా చేసిన ప్రభుత్వం గతంలో లేదు. భవిష్యత్తులో రాదని జోస్యం' చెప్పారు. సీఎం కేసీఆర్ రైతులకు అనుకూల నిర్ణయాలు, వ్యవసాయానికి సాయం చేసే విధంగా పథకాలు రూపొందించి అమలు చేస్తుండడంతో దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో భూముల రేట్లు పెరిగాయని మంత్రి వివరించారు.

రైతులకు మూడు గంటల విద్యుత్ చాలన్న రేవంత్ రెడ్డిని రైతులు నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు సమితి కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా ఏకమై కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మెదక్, జులై 18:(నేటినిజం ప్రతినిధి ):రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలను రాబోయే ఎన్నికల్లో తరిమి కొట్టాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిపిలుపునిచ్చారు.

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామ సమీపంలోని రైతు వేదికలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన కొత్తలో కాంగ్రెస్ నాయకులు విద్యుత్ పై హేళన చేశారని, మరోసారి రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్‌పై రైతులను మోసగిస్తున్నాడని ఆరోపించారు.

దేశం నివ్వెర పోయేలా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సీఎం కేసీఆర్ అందిస్తున్నారు పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి తానే సీఎం అయినట్లు పగటి కలలు కంటున్నాడు విమర్శించారు.

గత ప్రభుత్వాల హయాంలో నాణ్యమైన విద్యుత్ లేక ట్రాన్స్‌ఫార్మర్లు , మోటార్లు కాలిపోయేవి, కాని నేడు అలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు సుఖసంతోషాలతో వ్యవసాయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

## పార్టీలది ఒకే ఒక మంత్రం .. అది కుటుంబం కోసం

### ప్రతిపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ప్రతిపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. బెంగళూరులో సమావేశమైన పార్టీలకు ఒకే ఒక మంత్రం ఉందని, అది.. కుటుంబం యొక్క, కుటుంబం ద్వారా, కుటుంబం కోసం అని వివరించారు. అందుకే ప్రజలు 2024లో మళ్లీ ఎన్డీయేను అధికారంలోకి తేవాలని నిర్ణయించుకున్నారన్నారు. ఎన్డీయేకు వ్యతిరేకంగా బెంగళూరులో జరుగుతున్న సమావేశంలో 26 పార్టీలు పాల్గొంటుండగా, న్యూఢిల్లీలో జరిగే ఎన్డీయే పక్షాల సమావేశానికి 38 పార్టీలు హాజరుకాబోతున్నాయని తెలుస్తోంది. అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని పోర్టు బ్లెయిర్‌లో వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని మోదీ మంగళవారం వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత దేశ దుఃఖానికి బాధ్యులైనవారు ఇప్పుడు తమ దుకాణాలను తెరిచారని చెప్పారు. ఈ దుకాణాల్లో కులతత్త్వ విషం, విపరీతమైన అవినీతి గ్యారంటీగా దొరుకుతా యన్నారు. ఇప్పుడు ఈ పార్టీలు బెంగళూరులో ఒకే వేదికపైకి వచ్చాయ న్నారు. ఈ ప్రతిపక్షాలు ఓ పాట పాడుతున్నాయని, అయితే వాస్తవం వేరొకటి ఉందని చెప్పారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, “ఇది కట్టర్ అవినీతి సమ్మేళనమని ప్రజలు అంటున్నారు. ఈ సమావేశానికిగల మరొక ప్రత్యేకత ఏమిటంటే, కోట్లాది రూపాయల అవినీతి కేసులో బెయిలు మీద బయట ఉన్నవారిని ఎంతో గౌరవంతో చూస్తున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా బెయిలు మీద ఉంటే, మరింత ఎక్కువగా గౌరవిస్తున్నారు. ఓ జన సముదాయాన్ని అవమానించినందుకు కోర్టు శిక్షిస్తే, అలా శిక్ష పొందినవారిని గౌరవిస్తున్నారు” అని మోదీ చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత జరిగిన హింసాకాండను ప్రస్తావిస్తూ, బెంగ ళూరు సమావేశంలో పాల్గొన్న ప్రతిపక్ష నేతలను వారిపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి అడిగినపుడు, వారు మౌనంగా ఉన్నారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయని, దీనిపై వీరంతా మౌనాన్ని ఆశ్రయించారని చెప్పారు. తమను కాపాడాలని కాంగ్రెస్, వామపక్షాల కార్యకర్తలు వేడుకున్నప్పటికీ, వారి నేతలు మాత్రం స్వార్థపూరిత రాజకీయాలకోసం వారిని దయనీయ పరిస్థితుల్లో వదిలేశారన్నారు. తమిళనాడులో అవినీతి కేసులు చాలా ఉన్నాయన్నారు. ఈ కేసులు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని, నిందితులకు ప్రతిపక్ష నేతలు క్లీన్ చిట్ ఇస్తున్నారని తెలిపారు. బెంగళూరులో జరుగుతున్నది స్వచ్ఛమైన అవినీతి సమావేశమని ఆరోపించారు. ఈ పార్టీలకు అభివృద్ధిపై దృష్టి లేదని, కొన్ని పార్టీలు తమ వంశపారంపర్య వారసత్వ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నాయని, దేశ ప్రయోజనాలు, సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రజాస్వామిక వ్యవస్థలో వారసత్వ రాజకీయాలకు ప్రతిపక్ష పార్టీలు గుడ్డిగా మద్దతిస్తున్నాయన్నారు. రూ.20 లక్షల కోట్ల అవినీతి గ్యారంటీతో ప్రతిపక్షాలు ఏకమయ్యాయని మండిపడ్డారు. అందరినీ కలుపుకొనిపోతూ, అందరికీ అవకాశాలు లభించే సరికొత్త అభివృద్ధి నమూనాకు తాను కట్టుబడి ఉన్నానని మరోసారి మోదీ తెలిపారు. తన ప్రభుత్వ హయాంలో ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, అండమాన్ అండ్ నికోబార్ దీవులు అభివృద్ధి చెందినట్లు చెప్పారు.

## 45 మంది ఇన్ స్పెక్టర్ల బదిలీ.. ఆదేశాలిచ్చిన ఐజీ

హైదరాబాద్, జులై 18:మల్టీ జోన్ 1 పరిధిలో పనిచేస్తున్న 45 మంది ఇన్స్పెక్టర్ లను బదిలీ చేస్తూ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 31వ తేదీలోగా ఎన్నికల నియమావళి ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంతో గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున బదిలీలు జరుగుతున్నాయి. సొంత జిల్లాల్లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ లతోపాటు ఒకే జిల్లాలో మూడేళ్ల నుండి పనిచేస్తున్న ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో మరిన్ని బదిలీలు జరిగే అవకాశాలున్నాయి

# నిలుచున్న కొమ్మనే నరుక్కుంటూ ప్లాస్టిక్ విపత్తును ఆహ్వానిస్తున్నామా..!

ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ తయారు కావడం, అందులో సగానికి పైగా ప్లాస్టిక్ ఒకేసారు వాడి పారవేస్తూ(సింగిల్ యూజ్), 10 శాతం తిరిగి వాడుకోవడం (రీసైకిల్), 20 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చివరికి నదులు, సరస్సులు, సముద్ర జలాలతో కలవడం మనకు తెలియకుండానే జరిగిపోతున్నది. మునిసిపల్ ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ ఫిలిమ్స్, మురుగు నీరు, రసాయన ఎరువుల రూపంలో నేల మన్ను (సాయిల్) కాలుష్యం అవుతున్నది. తీవ్రమైన ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ఈ ఏడాది 'ప్రపంచ పర్యావరణ దిన-2023' నినాదంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమేద్దాం(బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం సముచితంగా ఉన్నది. ఔషధాలు, సౌందర్య సాధనాలు (కాస్మటిక్స్) లాంటి పలు పరిశ్రమలు విరివిగా మైక్రోప్లాస్టిక్స్‌ను విచక్షణారహితంగా వాడుతున్నాయి. నేడు మానవాళి వాడుతున్న తాగు నీటితో పాటు పీల్చే గాలి, నడిచే నేలలో కూడా అధిక పరిమాణంలో 'మైక్రోప్లాస్టిక్స్' అవశేషాలు కనిపిస్తున్నాయి.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్:

ప్రజారోగ్య పరిరక్షణ, సకల ప్రాణికోటి రక్షణ, దేశవాసుల సంక్షేమం, దేశ సుస్థిరాభివృద్ధి, మానవాళి సుఖ జీవనానికి బాటలు వేసే మార్గంగా ప్లాస్టిక్ నిషేధమనే ముఖ్య నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషదాయకం. అతి ప్రమాదకర 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్)' వాడకాన్ని నిషేధిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా (01 జూలై 2022 నుంచి) నిర్ణయం తీసుకోవడం బహు ఆనందకరం, సదా అభినందనీయం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన 100 దేశాల జాబితాలో ఇండియా 94వ స్థానంతో చేరినట్లు అయ్యింది. గతంలో కూడా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ప్రయత్నించడం జరిగినా ఆశించిన ఫలితాలు అమలులో కనిపించలేదు.

## ప్రాణికోటి మనుగడ ప్రశ్నార్థకం:

భూమండలానికి, జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరుముతూ దేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజల ఆయురారోగ్యాలను కాపాడడంలో ఈ నిర్ణయం ప్రముఖ పాత్రను వహిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. దేశవ్యాప్తంగా మహా నగరాలు, పట్టణాలు, వీధులు, నాలాలు, పల్లెలు, నదులు, మహాసముద్రాలు నేడు గరళ ప్లాస్టిక్ అవశేషాలతో నిండిపోయి ఉండడంతో ప్రజలు, సకల జీవుల (సముద్ర ఆహారం) ఉనికి ప్రమాదంలో పడుతున్నది. ప్లాస్టిక్ కాలుష్యంతో అకాల మరణాలు, క్యాన్సర్, హృదయనాళ జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, కాళ్ల నొప్పులు, దీర్ఘకాలిక వాపులు, న్యూరో సంబంధ వ్యాధులు, స్ట్రోక్స్ లాంటి తీవ్ర అనారోగ్యాలు కలుగుతున్నాయి.

## నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు:

ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మకోల్, డిస్పోజబుల్ ప్లాస్టిక్, కప్స్, గ్లాసెస్, ఇయర్ బడ్స్, ఐస్‌క్రామ్ కప్స్, స్వీట్ బాక్సులు, కత్తులు, పివిసి బ్యానర్లు, ప్లేట్లు, స్ట్రాలు, ట్రేలు, స్పూన్లు, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ అలంకార సామాగ్రి, సిగరెట్ పెట్టెలు లాంటి 19 రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ ఉత్పత్తులను నిషేధించడం ముదావహం. నేడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా, విక్రయించినా చట్ట వ్యతిరేకం, దండనీయమని తెలుసుకోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ, ఒకేసారి వాడుకునే ప్లాస్టిక్స్‌ను నిషేధిస్తూ, ఘన ప్లాస్టిక్ దిగుమతులను రద్దు చేస్తూ ప్రజారోగ్యానికి పట్టం కట్టడానికి కంకణబద్ధులం అవుదాం.

## గరళ ప్లాస్టిక్‌తో సహజీవనం:

ఇండియాలో ఏడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వినియోగం కావడం, అనంతరం కాలుష్య భూతంగా మారడం చూస్తున్నాం. వాడి పడేసిన జీవ విచ్ఛిన్నం చెందని (నాన్ బయోడిగ్రేడబుల్) ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయగల యంత్రాంగం లేకపోవడంతో ప్లాస్టిక్ విష వ్యర్థాలతో మానవాళి సహజీవనం చేయాల్సిన అగత్యం ఏర్పడింది. 1950 నుంచి నేటి వరకు భారత దేశవ్యాప్తంగా 8.3 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కావడం, దీనిలో కనీసం 60 శాతం నేల, నీటిలో నిక్షిప్తం కావడంతో ప్రాణుల మనుగడకే ముప్పు ఏర్పడింది. ఐరాస అంచనాల ప్రకారం కనీసం 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలను చేరి జలచరాలకు ప్రాణాంతకంగా మారడం చూస్తున్నాం. పలు జలచరాలు, ఇతర జంతువుల శరీరాల్లోకి మైక్రో ప్లాస్టిక్ చేరి అనారోగ్య కారణంగా మారడం వాస్తవమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ విచ్ఛిన్నం కావడానికి కనీసం 100 ఏండ్లు అయినా పడుతుందని గమనించాలి. క్రమంగా, దశల వారీగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు జోరందుకోవడం హర్షదాయకం. నేటి సమాజం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ నిషేధం కూడా తీసుకురావాలని కోరుకుందాం, సహకరిద్దాం. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయంతో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుతాయని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కుటిల విజ్ఞాపనలు చేయడం హాస్యాస్పదం, స్వార్థపూరితం,ఆక్షేపణీయంగా తోస్తున్నది.

## ప్రపంచ సమస్యగా ప్లాస్టిక్ కాలుష్యం:

అగ్నికి ఆజ్యం పోసినట్లు 2060 నాటికి 1.2 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తికి శిలాజ ఇంధనాలు వాడడంతో కార్బన్ ఉద్గార సంక్షోభానికి ఊతం ఇవ్వడమే కాకుండా సాలీనా 1 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలకు జననానికి కారణం అవుతుందని నిపుణులు వాపోతున్నారు. ఐరాస పర్యావరణ కార్యక్రమం (యూయన్‌ఈపి - యూయన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్) అంచనా ప్రకారం నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడు పోవడంతో పాటు సాలీనా 5 ట్రిలియన్ల ప్లాస్టిక్ సంచులు ప్రపంచవ్యాప్తంగా వినియోగించ బడుతున్నాయి. మె?త్తం ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి నిర్దాక్షిణ్యంగా పడేయడం (సింగిల్ యూజ్) జరుగుతోందని, ప్లాస్టిక్ సమస్య ప్రపంచ సమస్యగా అవతరించడం చూస్తున్నాం. ప్లాస్టిక్ కట్టడికి ప్రపంచ దేశాలు సత్వరమే నడుం బిగించాల్సిందే. జనవరి 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం పండ్లు, కూరగాయలు, వస్తు ప్యాకింగ్‌ల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం శుభ పరిణామం, అనుసరణీయమని గమనించాలి.

## ప్లాస్టిక్ నిషేధ చట్టం అమలు:

నేడు భారత ప్రభుత్వం తీసుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణతో ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. భారత్‌లోని అన్ని రాష్ట్రాలు ప్రమాదకర గుట్కా ఉత్పత్తుల తయారీ, నిల్వ, పంపిణీ, అమ్మకాలను నిషేధించినా నేడు మారుమూల గ్రామాల్లో సహితం అక్రమ సప్లై చైన్ల ద్వారా గుట్కా అమ్మకాలు యద్ధేచ్ఛగా జరగడం బహిరంగ రహస్యమని మనకు తెలుసు. ప్లాస్టిక్ ఉత్పత్తి పలు దశల్లో 8000 వరకు రసాయనాలు కలుపుతారని, వీటిలో కొన్ని అత్యంత విషపూరితమని, భూతాపానికి దోహదపడతాయని గుర్తించబడింది. దేశ హితం కోరి, జీవకోటి మనుగడకు గొడుగులు పడుతూ వ్యాపారులు, ఉత్పత్తిదారులు, పంపిణీ యంత్రాంగం, వినియోగదారులు ఈ నిషేధ విజయానికి తమ తమ చేయూతల్ని అందించాల్సి ఉంది. దశాబ్దాలుగా వినియోగదారులు ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకానికి అలవాటు పడ్డారు. సామాన్య ప్రజానీకానికి ప్లాస్టిక్ గరళ ప్రభావాలను అవగాహన కల్పిస్తూ పేపర్, నూలు, స్టీల్ పాత్రల వాడకాన్ని ప్రోత్సహిస్తేనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం సత్ఫలితాలను ఇస్తుందని గమనించాలి. అధికార యంత్రాంగాలు అలసత్వం, అధికారుల కొరత, అవినీతి చేతులు, వ్యాపారుల అక్రమ క్రియలు, రహస్య ఉత్పత్తులు/నిల్వలు, వినియోగదారుల నిర్లక్ష్యం లాంటి కారణాలతో నిషేధ అమలుకు తూట్లు పొడవరాదు. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 సెక్షన్ 15 ప్రకారం ఒక లక్ష వరకు ఫైన్, 5 ఏండ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు ఏకకాలంలో విధించవచ్చనే విషయాలను బహుళ ప్రచారం చేయాలి.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ అమలుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటూ, బాధ్యతగల పౌరులుగా రేపటి తరానికి ఆస్తిపాస్తులతో పాటు ఆరోగ్యకరమైన భూగోళాన్ని, పరిశుద్ధ జల నిధులను, స్వచ్ఛమైన గాలిని ప్రకృతి ప్రసాదంగా అందిద్దాం. జీవుల నివాసానికి ఒకే భూమి ఉందని, నివాసయోగ్యతగల మరో ప్రత్యామ్నాయ గ్రహం లేదని కళ్లు తెరుద్దాం, ప్లాస్టిక్ గరళ భూతాన్ని పారద్రోలుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ప్రధాన మంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన భారత జి-20 అధ్యక్షతపై సమన్వయ సంఘం 6వ సమావేశం

న్యూఢిల్లీ, జులై 18:భారత జి-20 అధ్యక్షతపై సమన్వయ కమిటీ 6వ సమావేశం ఇవాళ న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోగల అంతర్జాతీయ ప్రదర్శన-సమావేశం మందిరం (ఐఇసిసి)లో జరిగింది. ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.కె.మిశ్రా దీనికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2023 సెప్టెంబర్ 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించే జి-20 శిఖరాగ్ర సదస్సు సంబంధిత సన్నాహాలపై సమావేశం సమీక్షించింది. ఈ మేరకు సదస్సు వేదికవద్ద ఏర్పాట్లుసహా అధికారిక విధివిధానాలు, భద్రత, విమానాశ్రయ సమన్వయం, మీడియా, మౌలిక సదుపాయాల నవీకరణ , ఢిల్లీతోపాటు పొరుగు రాష్ట్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లు తదితరాలను సమావేశం నిశితంగా పరిశీలించింది. ఈ సదస్సు విజయవంతానికి అన్ని వ్యవస్థలూ 'సంపూర్ణ ప్రభుత్వం' పద్ధతిలో పనిచేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మిశ్రా స్పష్టం చేశారు.

అనంతరం కమిటీ సభ్యులు వివిధ సమావేశాల కోసం ప్రతిపాదించిన ప్రదేశాలను సందర్శించి, సూక్ష్మ వివరాలను కూడా లోతుగా పరిశీలించారు. వివిధ వ్యవస్థలు సజావుగా పనిచేసేందుకు వీలుగా నమూనా కార్యక్రమాలు, కసరత్తులు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. అలాగే శిఖరాగ్ర సదస్సు సన్నాహకాలకు మార్గనిర్దేశం చేసింది. మరో రెండు వారాల్లో తదుపరి సమీక్ష నిమిత్తం మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించింది. మరోవైపు ఇప్పటిదాకా నిర్వహించిన జి-20 సమావేశాలు, భారత జి-20 అధ్యక్షత కింద నిర్వహించాల్సిన మిగిలిన సమావేశాల సమీక్షకు అవకాశం కల్పించింది. కాగా, దేశవ్యాప్తంగా 55 ప్రాంతాల్లో ఇప్పటివరకూ 170 సమావేశాలు నిర్వహించినట్లు కమిటీ పేర్కొంది. అలాగే 2023 జూలై, ఆగస్టు నెలల్లో మంత్రుల స్థాయి సమావేశాలు అనేకం నిర్వహించాల్సి ఉందని తెలిపింది.

జి-20కి భారత అధ్యక్షత సంబంధిత కార్యక్రమాల సన్నాహాలు, ఏర్పాట్ల పరిశీలన బాధ్యతను కేంద్ర మంత్రిమండలి సమన్వయ సంఘానికి అప్పగించింది. ఈ నేపథ్యంలో సమన్వయ సంఘం ఇప్పటిదాకా ఐదుసార్లు సమావేశమై సమీక్షలు నిర్వహించింది. దీంతోపాటు భారత జి-20 అధ్యక్షతకు సంబంధించిన నిర్దిష్ట వాస్తవిక, రవాణా అంశాలపై చర్చ కోసం చాలాసార్లు సమావేశమైంది. ప్రస్తుత తాజా సమావేశంలో జాతీయ భద్రత సలహాదారు శ్రీ అజిత్ దోవల్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వి.కె.సక్సేనా, కేంద్ర మంత్రిమండలి కార్యదర్శి శ్రీ రాజీవ్ గౌబాలతోపాటు మరికొందరు ప్రముఖులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు తోడుగా నేనుంటా.. సీఎం జగన్

అమరావతి, జులై 18:చిరు వ్యాపారుల కష్టాల్లోంచి పుట్టుకొచ్చిందే జగనన్న తోడని, చిరువ్యాపారులకు తోడుగా నేనుంటానని సీఎం జగన్ అన్నారు.వరుసగా నాల్గవ ఏడాది జగనన్న తోడు పథాకాన్ని అమలు చేయటం ఆనందంగా ఉందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ సీఎం జగన్ వర్చువల్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న తోడు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద 5,10,412 మందికి ప్రభుత్వం మరో విడత వడ్డీ లేని రూ. 549.70 కోట్ల రుణాలను అందజేయడంతో పాటు గతంలో ఈ పథకం ద్వారా రుణాలు పొంది, సకాలంలో చెల్లించిన వారికి రూ. 11.03 కోట్ల వడ్డీ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నామని సీఎం జగన్ తెలిపారు.

చిరు వ్యాపారులకు పెట్టుబడి సాయంగా వడ్డీలేని రుణాలు?రాష్ట్రంలో ఉన్న చిరు వ్యాపారులకు పెట్టుబడి కష్టాలకు చెక్ పెడుతూ వారికి సాయంగా వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకం తీసుకువచ్చామన్నారు. ఈ పథకం ద్వారా 5,10,412 మంది లబ్ధిదారులకు రూ.560.73 కోట్ల లబ్ధి చేకూరుతుందని, ఒక్కొక్కరికి రూ.10 వేల నుంచి రూ.13 వేల వరకు వడ్డీ లేని రుణాలు అందుతాయని తెలిపారు. అంతేకాకుండా కొత్తగా మరో 56 వేల మందికి జగనన్న తోడు అందిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. మరి ముఖ్యంగా రూ.11.03 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కూడా విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకూ రూ. 2,955 కోట్ల వడ్డీ లేని రుణం అందించామని స్పష్టం చేశారు.

ఇప్పటివరకు 4.54 లక్షల మంది సకాలంలో రుణాలు చెల్లించి మళ్లీ రూ.10 వేలు, ఆపై రుణాలుగా అందుకుంటున్నారని సీఎం జగన్ తెలిపారు. సకాలంలో చెల్లించిన వారికి రూ. 13 వేల వరకూ వడ్డీ లేని రుణమని, జగనన్న తోడు ద్వారా లబ్ధిపొందిన వారిలో 80 శాతం అక్కా చెల్లెమ్మలే ఉన్నారని పేర్కొన్నారు.

దేశంలో ఎక్కడా జరగడం లేదు. దేశం మొత్తం ఒకవైపు ఉంటే.. ఏపీ మరోవైపున ఉందన్నారు. ఈ స్థాయిలో రుణాలు ఇప్పించడం దేశంలోనే ఒక అరుదైన ఘటన అన్నారు. ఈ కార్యక్రమాన్ని సత్ఫలితాలు ఇచ్చే విధంగా నడిపిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, సెర్ఫ్, మెప్మా వ్యవస్థలు, మరీ ముఖ్యంగా తోడ్పాటు అందిస్తున్న బ్యాంకర్లకు నా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అందరం ఒక్కటై కలిసికట్టుగా చెయ్యి అందిస్తేనే పేదవాడికి మంచి జరుగుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు.

చిరువ్యాపారులకు వడ్డీలేని రుణం అక్షరాల రూ.2,955 కోట్లు ఇవ్వగలిగామని చెప్పడానికి సంతోషపడు తున్నానని సీఎం హర్షం వ్యక్తం చేశారు. దాదాపుగా 15 లక్షల మంది రుణాలు అందుకోగా, ఇందులో మల్టీఫుల్ టైమ్స్‌లో రుణాలు చెల్లించిన వారు 13.29 లక్షల మంది ఉన్నారని పేర్కొన్నారు.




# పేదల కోసం వందే భారత్ సరికొత్త రైళ్ళు

న్యూ ఢిల్లీ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేంద్రంలోని మోదీ సర్కారు ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లు సామాన్యులకు గుదిబండలా మారాయి. ఆయా రైళ్లలో ఛార్జీలు ఎక్కువ ఉండటంతో సామాన్యులు ప్రయాణించలేకపోతున్నారు. వందే భారత్ రైలు ప్రజలను వేగంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నా అధిక ఛార్జీలను భరించలేక పేదలు మిగతా రైళ్లలో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఎన్ని విమర్శలు వచ్చినా ఇప్పటివరకు 25 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను భారతీయ రైల్వేలు అందుబాటులోకి తెచ్చాయి. త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్లను ప్రారంభించేందుకు రైల్వే ప్రణాళికలు రూపొందిస్తోంది.ఏ మాటకు ఆ మాట చెప్పాలంటే.. కొన్ని మార్గాల్లో వందేభారత్ రైళ్లకు మంచి డిమాండ్ ఉంది. కొన్ని మార్గాల్లో మాత్రం ఈ రైళ్లలో ఆక్యుపెన్సీ చాలా తక్కువగా ఉంటోంది. అయితే పేదలను దృష్టిలో పెంచుకుని రైల్వే శాఖ వందే భారత్ రైళ్లలో సరికొత్త వేరియంట్లను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు వందే భారత్ స్లీపర్, వందే మెట్రో, వందే సాధారణ్ రైళ్లను పరిచయం చేయనుంది. ప్రస్తుతం వందేభారత్ రైళ్లు 550 కి.మీ. వరకు కవర్ చేస్తున్నాయి. వీటిలో కేవలం చైర్‌కార్ సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. త్వరలో ప్రవేశపెట్టనున్న వందే భారత్ రైళ్లు 550 కిలోమీటర్లకు పైగా దూరాన్ని కవర్ చేయను న్నాయి. ఇందులో మిగతా రైళ్లలో మాదిరిగానే స్లీపర్ బోగీలు ఏర్పాటు చేయనున్నారు.

# అందుల శరణాలయాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## -ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్



హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేంద్ర ప్రభుత్వం అందుల శరణాలయాలకు ప్రత్యేక సదుపాయాలు ఇచ్చి ఆదరించి ప్రోత్సహించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీ శ్రీజి వివేక్ గారిని రాజ్ భవన్ సమీపానగల వారి స్వగృహంలో కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంద శరణాలయ నిర్వహకుడు వందనం రాజు అంద విద్యార్థుల సంక్షేమం గురించి అంద విద్యార్థుల శరణాల యాల ఇబ్బందుల గురించి వివరించారు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అంద విద్యార్థులకు శరణాలయాలకు మరింత చేయూతను ప్రోత్సాహాన్ని ఇవ్వాలని కోరారు అంబేద్కర్ యువ సేన అధ్యక్షుడు మల్లు శివరాం ఆధ్వర్యంలో జి వివేక్ గారికి వినతిపత్రం సమర్పించారు కార్యక్రమంలో సంఘ సేవకులు విజయ దేవి అంబేద్కర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

# 'కడెం' ప్రాజెక్టుకు వరద- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

ఆదిలాబాద్, జులై 18:నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆ ప్రాజెక్ట్ ఏఈ రాథోడ్ విఠల్ తెలిపారు.

ఆ ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతంలో(క్యాచ్మెంట్) వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున మంగళవారం రాత్రి ఎప్పుడైనా ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి గోదావరిలోకి నీరు వదిలే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతం (దిగువ)కడెం, దస్తూరాబాద్, జన్నారం దండేపల్లి, లక్షెటిపేట పశువుల, గొర్రెల, జాలర్లు రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదు

## -భారత దేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవాదం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించడంపై తమ పార్టీ లక్ష్యం

## -కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏకమవుతున్న ప్రతిపక్షాలు బెంగళూరులో సోమ, మంగళవారాల్లో విస్తృతంగా చర్చలు జరుపుతున్నాయి. భావ సారూప్యతగల 26 ఎన్డీయేయేతర పార్టీలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నాయి. అటువంటి సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు.మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రతిపక్ష పార్టీల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదని చెప్పారు. భారత దేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవాదం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించడంపై మాత్రమే తమ పార్టీకి మక్కువ ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో తమ మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. అవి అధిగమించలేనంత పెద్ద విభేదాలు కావని, ప్రజలను కాపాడటం కోసం వాటిని పక్కన పెట్టవచ్చునని చెప్పారు. ప్రజలు ద్రవ్యోల్బణంతో బాధపడుతున్నారన్నారు. నిరుద్యోగంతో బాధ పడుతున్న యువత కోసం, హక్కుల అణచివేతకు గురవుతున్న పేదలు, దళితులు, గిరిజనులు, మైనారిటీల కోసం వాటిని వదిలిపెట్టవచ్చునని చెప్పారు.



ఈ సమావేశానికి హాజరైన 26 పార్టీలకు తగినంత రాజకీయ బలం ఉందని చెప్పారు. 11 రాష్ట్రాల్లో ఈ పార్టీలు అధికారంలో ఉన్నాయన్నారు. కూటముల ప్రాధాన్యాన్ని వివరించారు. బీజేపీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో 303 స్థానాలను దక్కించుకుందని, ఈ స్థానాలను ఆ పార్టీ తనంతట తాను గెలుచుకోలేదని అన్నారు. బీజేపీ తన మిత్ర పక్షాల ఓట్లను పొంది, అధికారంలోకి వచ్చి, ఆ తర్వాత ఆ మిత్ర పక్షాలను వదిలేసిందని చెప్పారు. ఇప్పుడు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర నేతలు రాష్ట్రాల్లో తిరుగుతూ, పాత మిత్రులతో సత్సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నారన్నారు.

ఇదిలావుండగా, ప్రతిపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. బెంగళూరులో సమావేశమైన పార్టీలకు ఒకే ఒక మంత్రం ఉందని, అది.. కుటుంబం యొక్క, కుటుంబం ద్వారా, కుటుంబం కోసం అని వివరించారు. అందుకే ప్రజలు 2024లో మళ్లీ ఎన్డీయేను అధికారంలోకి తేవాలని నిర్ణయించుకున్నారన్నారు.

# కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి- కాంగ్రెస్ నేత బోడ శ్రావణ్

ఖమ్మం, జులై 18: (నేటినిజం ప్రతినిధి): గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా వారి డిమాండ్స్ కు మద్దతుగా కాంగ్రెస్ నేత బోడశ్రావణ్ కుమార్ సంఘీభావం తెలుపుతూ, మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల హక్కుల ను కాలరాసే విధంగా ప్రయత్నం చేస్తుంది. ఉదయాన్నే లేచినప్పటి నుంచి కార్మికులు తన ఇల్లు వాకిలి ఊడ్చుకోకుండానే గ్రామాల్లో చెత్తాచెదా రం, కాలువలు, మొక్కలు, నీటి వసతి, డంపింగ్ పనులు చేయడం జరుగుతుంది. విధి నిర్వహణలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఎలాంటి ఇన్సూరెన్స్ లేదు భద్రత లేని జీవితం అని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, పంచాయతీల్లో ఇతర అన్ని రకాల పనులు చక్కబెట్టే కార్మికులకు రూ.8,500 వేతనం ఇస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తోందని ఆరోపించారు. వీరికి రూ.19 వేల వేతనం ఇవ్వాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే కార్మికులను నియమించారని, జనాభా పెరిగి పనిభారం పెరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. పదో తారీఖు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని తీసుకెళ్లారన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పు చేశారని, బంగారు తెలంగాణ అని చెప్పి జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. వీరికి ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇన్సూరెన్స్ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంపు, పర్మినెంట్ చేయడం, అర్హులైన గ్రామపంచాయతీ కారోబార్లు, బిల్ కలెక్టర్లను కార్యదర్శులుగా నియమించడం, వారికి ఆరోగ్య భద్రత కల్పించడం మొదలగు న్యాయమైన డిమాండ్లు వెంటనే తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని వారు సూచించారు. అధికారం కోసం కార్మికులకు కొన్ని హామీలు ఇవ్వడం.. .గెలిచిన తర్వాత హామీలు మరిచిపోవడం... అడిగితే అణచివేతలు బెదిరింపులకు గురిచేయడం జరుగుతుంది. ఇప్పటికైనా వెంటనే వీరి డిమాండ్స్ ను నెరవేర్చే వరకు వెన్నంటే ఉంటానని తెలిపారు.

# కామన్ సివిల్ కోడ్‌తో ప్రజల మధ్య ద్వేషం పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం




## -తెలంగాణ రాష్ట్ర మైనారిటీ/దూదేకుల రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఏ.ఖదీర్

నల్లగొండ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కామన్ సివిల్ కోడ్ ను వ్యతిరేకిస్తున్న తెలంగాణ రాష్ట్ర మైనారిటీ/ దూదేకుల తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఏ. ఖదీర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సివిల్ కోడ్ ను అన్ని మతాలవారు అయోమయంలో పడ్డారని అన్నారు. బి.జె.పి .దేశాభివృద్ధి ని విస్మరించి విద్వేష పూర్వకంగా రాజకీయం చేసస్తూ ప్రజల మధ్య ద్వేషం పెంచుతుంది అన్నారు. భిన్నత్వంలో, ఏకత్వం ఉన్న భారతదేశంలో యు. సి. సి. పేరుతో బి.జె.పి. కేవలం రాజకీయ ప్రయో జనాల కోసం ప్రజలను మభ్యపెడు తుందన్నారు. భారత దేశంలోని పౌరుల వివాహాలు, విడాకులు, ఆస్తిపంపకాలపై ఈ చట్టం ప్రభావం చూపుతుందన్నారు. రాజ్యాంగం రాసేటప్పుడు రాజ్యాంగ కమిటీలో యు .సి. సి. పై విస్తృతంగా చర్య జరిగిందన్నారు. భారతదేశ పరిస్థితుల ను బట్టి వైవిధ్యం ఉన్న దేశంలో ఒకేసారి ఒకే చట్టం అమలు సరికాదని భావించిన రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయాన్ని ఆదేశిక సూత్రాలతో పొందుపరిచినవారు అన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 36 నుంచి 51 పురుషులకు స్త్రీలకు సమాన ఆదాయం వచ్చేలా చూడడం విద్యా వైద్యం ఉచితంగా అందరికీ అందించడం వంటి ఎన్నో ఉన్నాయ న్నారు. రాజ్యాంగ సభలో కూడా5-4 ఓట్లతో యు సి సి ప్రాథమిక హక్కు హోదాను కోల్పోయింది అన్నారు. అవసరం వస్తే పర్సనల్ చట్టాలు రాష్ట్రాన్ని బట్టి మార్చుకోవచ్చు అన్నారు. కానీ దేశం అంతటా ఒకే చట్టం కోరుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్ల పాలనలో ప్రజలకు ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెట్టి, ప్రాజెక్టులు నిర్మించి, మిషన్ భగీరథ లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రతి ఇంటికి ఒక పథకం వర్తించేలా చూస్తున్నటువంటి ప్రభుత్వం కె.సి. ఆర్ గారి ప్రభుత్వం ఈరోజు చేస్తున్నటువ ంటి అభివృద్ధి కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు చూస్తున్నటువంటి పరిపాలన కె.సి.ఆర్ గారి పరిపాలన అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాబా ఫక్రుద్దీన్, నల్లగొండ అధ్యక్షులు ఆజం ,గౌరవ అధ్యక్షులు అజీజ్ , బషీర్ యూసుఫ్ , సలీం అంజత్ , రజాక్ , షఫీ, అహ్మద్, పాల్గొన్నారు.

# ఇఎస్ఐ పథకం కింద కొత్తగా 20.23 లక్షల మంది ఉద్యోగుల నమోదు

న్యూఢిల్లీ, జులై 18:ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఇఎస్ఐసి - ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్పొరేషన్) తాత్కాలిక వేతన పట్టిక డాటా ప్రకారం మే 2023లో సుమారు 20.23 లక్షల మంది నూతన ఉద్యోగులను అందులో జోడించడం జరిగింది.

దాదాపు 24,886 కొత్త సంస్థలను నమోదు చేసి మే 2023 నెలలో రాష్ట్ర బీమా కార్పొరేషన్ సామాజిక భద్రతా గొడుకు కిందకు తీసుకురావడం ద్వారా పరిధిని మరింత విస్తృతం చేశారు.

కొత్త రిజిస్ట్రేషన్‌ల ద్వారా యువతకు మరిన్ని ఉద్యోగాలను సృష్టించారని మే 2023 నెలలో జోడించిన మొత్తం 20.23 లక్షల మంది ఉద్యోగులలో 9.40 లక్షల మంది ఉద్యోగులు 25 ఏళ్ళ వరకు ఉన్నవారు ఉన్నారని డేటా స్పష్టం చేస్తోంది. మొత్తం ఉద్యోగులలో వీరి శాతం 47%గా ఉంది. వేతన డాటా జెండర్ వారీ విశ్లేషణ ప్రకారం వే, 2023నెలలో నికరంగా 3.96 లక్షల మంది మహిళలు ఉన్నారు. అలాగే, మొత్తం 71 మంది ట్రాన్స్‌జెండర్ ఉద్యోగులను కూడా ఇఎస్ఐ పథకం కింద మే 2023లో నమోదు చేశారు. ఇఎస్ సి ఐ సి సమాజంలోని ప్రతివర్గానికి తన ప్రయోజనాలను అందించేందుకు కట్టుబడి ఉందని ఇది పట్టి చూపుతోంది.

వేతన పట్టిక డాటా తాత్కాలికం, ఎందుకంటే ఈ డాటా ఉత్పాదన అనేది నిరంతరం కొనసాగే విన్యాసం.

# పధానమంత్రి ఉపాధి కల్పన (PMEGP) పై అదనపు కలెక్టర్‌గారి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా ఓఎస్డి అశోక్ కుమార్ ఐపీఎస్




ములుగు , జులై 18: (నేటినిజం ప్రతినిధి): ప్రధానమంత్రి ఉపాధి కల్పన అవగాహన సదస్సును కె.వి.ఐ.సి మరియు ములుగు జిల్లా పోలీస్ శాఖ వారి సౌజన్యంతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించడం జరిగినది.

ఓ ఎస్ డి అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ సరెండర్ అయిన మావోయిస్టులు మరియు గుత్తి కోయ మొదలగు వారి కోసం నిర్వహించడం జరుగుతుందని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం స్వయం ఉపాధి కల్పించడం, వ్యాపార వ్యవస్థాపకులకు లక్ష రూపాయల నుండి 50 లక్షల వరకు లోన్లు మంజూరు చేయడం జరుగుతుందని దానికోసం 5 నుండి 10 రోజుల వరకు శిక్షణా కార్యక్రమంకు హాజరు కావలసి ఉంటుందని. తయారీ రంగానికి రూపాయలు 50 లక్షల వరకు,సేవా రంగానికి 20 లక్షలు బ్యాంకు లోన్ మంజూరు చేయడం జరుగుతుందని అంతేకాకుండా ఆ యొక్క ప్రాజెక్టు వ్యయం మీద ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు 35% రాయితీ మరియు ఇతరులకు 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అదనపు కలెక్టర్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. ఇతర సందేహాలకై కే వి ఐ సి జిల్లా నోడల్ ఆఫీసర్ సి హెచ్ రాజేష్ గారిని 9493262703 ఈ నంబర్ పై సంప్రదించగలరు ఈ కార్యక్రమంలో ములుగు భూపాలపల్లి ఓ ఎస్ డి శ్రీ అశోక్ కుమార్ గారు అదనపు కలెక్టర్ గణేష్ గారు డీఎస్పీ ములుగు రవీందర్ గారు కే వి ఐ సి నోడల్ ఆఫీసర్సి హెచ్ రాజేష్ గారు ఎల్ డి ఎం టీ రాజ్ కుమార్ గారు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆర్ ఐ అడ్మిన్ వెంకట నారాయణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్ కిరణ్ రీజినల్ ఆఫీసర్ అశోక్ డిపిఎం సతీష్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



ములుగు , జులై 18: (నేటినిజం ప్రతినిధి): స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడవే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పి ఓ అంకిత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్ లతో కలసి సంబంధిత అధికారులతో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తహసిల్దారులకు సూచించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరి ంచే దరఖాస్తులకు, ఆమోదించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, గ్రామ పం చాయతీలు జారీచేసిన మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా జాబితా నుంచి పేర్లు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తిచేసి, సదరు వివరాలను బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6 ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఓటర్లు ఉంటే ఆ ఇంటి నెంబర్ కు ఎన్నికల నిమిత్తం సబ్ నెంబర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఒక ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8 తీసుకొని ఆ ఇంటి నెంబర్, సబ్ నెంబర్లను సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే పనులు, ఓటరు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదు జూలై 19 నాటికి పూర్తి చేయాలని అన్నారు. 20 న అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.జిల్లాలో ప్రతి దరఖాస్తు యొక్క ఫైల్ అందుబాటులో ఉండాలని, ఎన్నిల కమిషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ విజయ భాస్కర్, తహసిల్దార్లు, డిప్యూటేషన్ తహశీల్దార్లు, సూపర్వైజర్లు,ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులు పూర్తి చేయించండి - ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు వినతి



హైదరాబాద్, జులై 18:నిజాంపేట్ కార్పొరేషన్ 18వ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని డివిజన్ ప్రజలు విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. 18వ డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి తో శ్రీహోమ్స్ కాలనీ ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి సంబంధిత కాలనీలో మరియు డివిజన్లో ఉన్న ప్రతీ పెండింగ్ పనులు పూర్తి చేయించాలని విన్నవించారు.

అనంతరం ఎమ్మెల్సీ వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించి పై అధికారులతో చర్చించి త్వరలో పెండింగ్ పనులను మరి ఇతర సమస్యలను ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీహోమ్స్ కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువ నాయకులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో మత్తడి పారుతుందని దొంగ పండుగలు

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలారెడ్డి విమర్శలు గుప్పించారు. “కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగాణికి నీళ్లిచ్చామని దొర చెప్తుంటే.. సాగుకు చుక్క నీరు లేక కాలువల పొంటే బోర్లు వేసుకొనే దుస్థితి రైతులది. మండుటెండల్లో మత్తడి పారుతుందని కేసీఆర్ దొంగ పండుగలు చేస్తుంటే.. నారుమడికైనా కాసిన్ని నీళ్ళు లేవనేది రైతుల వాదన. 9 ఏళ్లలో ఉన్న బోర్లకు అదనంగా 15 లక్షల కొత్త బోర్లు పడ్డాయంటే.. దొర డ్రీమ్డ్ ప్రాజెక్ట్ పని తీరు చెప్పనక్కర్లే. మసి పూసి మారేడు కాయ చేసినట్లు.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం “గోదారి నీళ్లను గోదారిలో ఎత్తిపోయడానికే”. అని ఆమె ఆరోపించారు.”38 వేల కోట్లతో మహానేత కట్టాలనుకున్న తెలంగాణ జీవధార ప్రాణహిత - చేవెళ్లను రీడిజైన్ చేసి కల్వకుంట్ల కుటుంబానికి కమీషన్ల ధారగా మార్చాడు. కోటి ఎకరాల పేరుతో కోటి భ్రమలే తప్పా లక్ష ఎకరాలకు దిక్కులేదు. లక్ష 51 వేల కోట్లతో ప్రపంచం గర్వించే ప్రాజెక్ట్ కట్టి ఫామ్ హౌజ్ కి తప్పా తెలంగాణ మాగాణికి పారింది లేదు. బోరు ఉంటే సాగు.. లేకుంటే పడావులా ఉంది తెలంగాణ వ్యవసాయం. పనికి రాని ప్రాజెక్టులకు వేల కోట్లు కరెంట్ బిల్లులు కట్టే దొర. రైతులకు సరిపడా కరెంట్ మాత్రం ఇవ్వరు. కాలువల్లో నీళ్ళు రావు. బోర్లు నడవవు. పంటల్ని ఎండబెట్టి.. రైతుల్ని రోడ్లపైకి ఈడ్చి పట్టుమని 8 గంటలు ఇయ్యలేనోళ్లు.. 24 గంటలు ఇస్తున్నం అంటుంటే.. దెయ్యాలు వేదాలు పలికినట్లుంది. 24గంటల ఉచిత విద్యుత్ అబద్ధం అనడానికి ట్రాన్స్ కో, జెన్కో అఓఆ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. “మూడు పంటలు అబద్ధం - 24గంటల కరెంటు వచ్చి అబద్ధం”. అని షర్మిల ఆరోపించారు.

# భూదందాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్... రిమాండ్‌కు తరలింపు

ఖమ్మం, జులై 18: (నేటినిజం ప్రతినిధి): భూదాన కమిటి సభ్యులమని చెప్పుకుంటూ..అమాయక పేద ప్రజల నుండి లక్షలాది రూపాయలు వసూళ్ళు చేసి ప్రవేటు పట్టా భూములను అక్రమించేలా ఉసిగొల్పుతూ..మోసం చేస్తున్న ఐదుగురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ పీవీ గణేష్ తెలిపారు. ఈనెల15న ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గల ప్రవేటు భూములను ఆక్రమించి గుడిసెలు వేసి దురాక్రమణకు పాల్పడేలా ప్రోత్సహించిన13 మందిపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులలోని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వెలుగుమట్ల ప్రాంతంలో నివాసం వుంటున్న నిందుతులు. 1)కోప్పెర వెంకన్న,2)వాకబొయిన రాములు, 3)బరిగెల జయమ్మ,(4)బుడిగే రాములు,(5)బాణాల లక్ష్మణాచారితో పాటు మరో 8మంది ఒక ముఠాగా ఏర్పడి అయా ప్రాంతాలలోని ప్రవేటు భూమి పట్టాదారును బెదిరించి వారి నుండి లక్షల రూపాయలు డిమాండ్ చేసి సగం డబ్బులు తీసుకొని మిగిలిన డబ్బుల కోసం డిమాండ్ చేశారని, భూమి యాజమానులు ఇవ్వకపోవడంతో ఇదే అదునుగా భావించిన ఈ ముఠా సభ్యులు ఇళు? లేని అమాయక పేద ప్రజలకు త్వరలోనే పట్టాలు ఇప్పిస్తామని నమ్మించి వారినుండి 10వేల నుండి లక్ష రూపాయల వరకు వసూళ్ళు చేసి ప్రవేటు భూములను అక్రమించేలా ప్రోత్సహించారని తెలిపారు. నిందుతులపై భూముల దురాక్రమణకు యత్నించడం, పోలీసు విధులను అడ్డుకోవడం, మారణాయుధాలు కలిగి ఉండటం వంటి కారణాలతో నిందుతులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులో పరారీలో వున్న మరో ఎనిమిది మంది నిందుతుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందుతులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# టీఎస్ఆర్టీసి మెదక్ రీజియన్ లో 16 మంది ఉద్యోగులకు సూపర్వైజర్‌గా పదోన్నతులు




సంగారెడ్డి, జూలై 18 (నేటినిజం ప్రతినిధి): మెదక్ రీజియన్ లో 25 సంవత్సరాల నుండి కండక్టర్లుగా మరియు డ్రైవర్లుగా సర్వీసు చేస్తున్న 16 మంది కండక్టర్లు/డ్రైవర్లకు సూపర్వైజర్ పోస్టులకు పదోన్నతి ఇవ్వడం జరిగింది. అందులో 13 మంది కండక్టర్లు మరియు 3 డ్రైవర్లు ఉన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగులకు రీజినల్ మేనేజర్ అభినందనలు తెలిపి, వారికి ఆర్డర్ కాపీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి మరియు మన రీజియన్ ను ముందంచలో తీసుకురావడానికి కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. పదోన్నతి పొందిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ చాలా సంవత్సరాలుగా సంస్థల తమ విధులను అంకితభావంతో నిర్వహించడం వలన తమ పిల్లలు మంచి స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ పదోన్నతులు తమ అదృష్టంగా భావిస్తూ ఉద్యోగ సోదరా సోదరీమణులు అందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగి బి.బి.కే రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కండక్టర్గా చేస్తూ పిల్లలకు ఎంఎన్ఆర్ కాలేజీలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ చెప్పిన “కలలు కనండి, కలలను సాకారం చేసుకునే వరకు శ్రమించండి” అనే నినాదంతో పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదిగారని సంతోషం వ్యక్తం చేశారు. తన పిల్లలు తను అంకితభావంతో సంస్థకు మరియు ప్రజలకు చేస్తున్న సేవాను స్ఫూర్తిగా తీసుకొని పైకి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ యన్.సుదర్శన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవాధీనం, జోస్న, పర్సనల్ ఆఫీసర్ సుజాత, అసిస్టెంట్ పర్సనల్ మేనేజర్ సంపత్ కుమార్ మరియు డిప్యూటీ సూపర్డెంట్ ఎస్.వెంకటేశం పాల్గొన్నారు.


# ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు
పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో

జాలాది రత్నసుధీర్ రచించిన కథాసంకలనం

## మనసు పలికిన ...




ఆవిష్కరణ సభ

సభాధ్యక్షత : శ్రీ.సి.ఎస్. రాంబాబు (కథారచయిత)

ముఖ్య అతిథి - ఆవిష్కర్త : ఆచార్య కొలకలూరి ఇనాక్ (పూర్వ ఉపకులపతి - శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం) పద్మశ్రీ పురస్కార గ్రహీత

ఆత్మీక అతిథులు : శ్రీ.ఎ. దినకర బాబు, ఐఏఎస్. రిటైర్డ్
శ్రీ విహారి, రచయిత, విమర్శకులు
శ్రీ గుడిపాటి, ఎడిటర్, పాలపిట్ట, సాహిత్య మాసపత్రిక

వేదిక

రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ (మొదటి అంతస్థు), హైదరాబాద్

సమయం: 21-07-2023, శుక్రవారం, సాయంత్రం 6.00 గంటలకు

# నాగయ్యని పరామర్శించిన ఆత్మ కమిటీ చైర్మన్



ఖమ్మం, జులై 18: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం చిన్న గోపతిగ్రామంలో నిన్న రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో గాయాలపాలైన కోలా నాగయ్యని ఆయన ఇంటివద్ద పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న వైరానియోజకవర్గ ఆత్మకమిటీచైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరామార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, కార్యకర్తలు తదితరులు న్నారు.

# మాకు మున్సిపల్ వద్దు గ్రామ పంచాయితీ ముద్దు



రంగారెడ్డి, జులై 18:మున్సిపల్ మాకు వద్దు గ్రామ పంచాయితీ ముద్దు' అంటూ నినాదాలు చేస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామస్తులు మంగళవారం గ్రామం లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వారు మాట్లాడుతూ నూతనంగా చేవెళ్ల మండలాన్ని మున్సిపా లిటీగా ఏర్పాటు చేస్తున్న క్రమంలో దేవుని ఎర్రవల్లి గ్రామం కూడా మున్సిపాలిటీలో కలుస్తుందని తెలిసి 'మేము ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టాం అని, మా ఊరిని మున్సిపాలిటీలో చేరిస్తే ఊరుకునేది లేదు' అని అన్నారు. సర్పంచ్, ఎంపీపీ ఎవరిని అడిగి వాళ్ళు మున్సిపలిటీలో చేర్చడానికి అంగీకరించారో అనే విషయం ప్రజల ముందుకి వచ్చి చెప్పాలని ఓట్లు మావి కావాలి కానీ ఇలాంటి సందర్భాల్లో 'మా' అభిప్రాయం తీసుకోరా' అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య , చేవెళ్ల బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ , శ్రీనివాస్, రాజు రవీందర్, శివయ్య, విట్టల్ రెడ్డి, కరికే శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్,రమేష్, మల్లేష్ , గోపాల్, శ్రీశైలం గ్రామస్తులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 13.5 కోట్ల మంది భారతీయులు పేదరికంకి సంబంధించిన

## బహు ప్రమాణాల సూచికల నుంచి బయటకు వచ్చారు

న్యూఢిల్లీ, జులై 18:నీతి ఆయోగ్ నివేదిక 'నేషనల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్: ఎ ప్రోగ్రెస్ రివ్యూ 2023' ప్రకారం 2015-16 మరియు 2019-21 మధ్య రికార్డు స్థాయిలో 13.5 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికం నుండి బయటపడ్డారు. నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వి కె పాల్ మరియు డాక్టర్ అరవింద్ వీరమణి మరియు నీతి ఆయోగ్ సిఇఒ శ్రీ బి వి ఆర్ సుబ్రహ్మణ్యం సమక్షంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ శ్రీ సుమన్ బేరీ ఈ రోజు నివేదికను విడుదల చేశారు.

తాజా నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ఖిఔఈఉూ-5 (2019-21)ని ఆధారంగా, జాతీయ బహుమితీయ పేదరిక సూచిక (ఓఖఎ) యొక్క ఈ రెండవ ఎడిషన్ రెండు సర్వేలు, ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ 4 (2015-16) మరియు ఎన్ ఎఫ్ హెచ్ ఎస్-5 (2019-21)మధ్య బహుమితీయ పేదరికాన్ని తగ్గించడంలో భారతదేశం యొక్క పురోగతిని సూచిస్తుంది. ఇది నవంబర్ 2021బేస్‌లైన్ పై ప్రారంభించబడిన భారతదేశపు జాతీయ ఎం పీ ఐ నివేదిక. ప్రపంచ వ్యాప్తంగాఅనుసరించిన విస్తృత పద్ధతికి అనుగుణంగా ఈ నివేదిక రూపొందించబడింది.

జాతీయ ఎం పీ ఐ 12 ఎస్డీజీ-సమలేఖన సూచికల కు ప్రాతినిధ్యం వహించే ఆరోగ్యం, విద్య మరియు జీవన ప్రమాణాల యొక్క మూడు సమానమైన ప్రమాణాలు అంతటా ఏకకాలం లో కష్టాలను కొలుస్తుంది. వీటిలో పోషకాహారం, పిల్లలు మరియు కౌమారదశ మరణాలు, తల్లి ఆరోగ్యం, పాఠశాల విద్య, పాఠశాల హాజరు, వంట ఇంధనం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, గృహాలు, ఆస్తులు మరియు బ్యాంకు ఖాతాలు వంటి మొత్తం 12 సూచికలలో గణనీయమైన మెరుగుదల కనిపించింది.

2015-16 మరియు 2019-21 మధ్య, ఎం పీ ఐ విలువ 0.117 నుండి 0.066కి దాదాపు సగానికి పడిపోయింది. పేదరికం యొక్క తీవ్రత 47% నుండి 44%కి తగ్గింది, తద్వారా భారతదేశం ఎస్ డీ జీ లక్ష్యం 1.2 (బహుళ పేదరికాన్ని తగ్గించడం) నిర్దేశించిన కాలం 2030 కంటే ముందే సాధించే దిశలో పయనిస్తోంది. ఇది సుస్థిరమైన మరియు సమానమైన అభివృద్ధిని నిర్ధారించడం ద్వారా ఎస్ డీ జీ లక్ష్యం సాధించే మార్గంలో నిలిచింది. ఇది 2030 నాటికి కనీసం సగానికి పైగా పేదరికాన్ని నిర్మూలించడంపై ప్రభుత్వ వ్యూహాత్మక దృష్టిని ప్రదర్శిస్తుంది, తద్వారా ఎస్ డీ జీ ల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు కట్టుబడి ఉండటాన్ని సూచిస్తుంది.

పారిశుధ్యం, పోషకాహారం, వంట ఇంధనం, ఆర్థిక సమ్మిళితం, తాగునీరు మరియు విద్యుత్ వినియోగం ను మెరుగుపరచడంపై ప్రభుత్వం అంకితభావంతో దృష్టి సారించడం ఈ రంగాలలో గణనీయమైన పురోగతికి దారితీసింది. ఎం పీ ఐ యొత్తం 12 పారామీటర్‌లలో గుర్తించదగిన మెరుగుదలలను చూపించాయి. పోషణ్ అభియాన్ మరియు రక్తహీనత ముక్త్ భారత్ వంటి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు ఆరోగ్య రంగంలో కష్టాల తగ్గింపులకు దోహదపడ్డాయి. స్వచ్ఛ భారత్ మిషన్ మరియు జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా పారిశుధ్యాన్ని మెరుగుపరిచాయి. పారిశుధ్యసమస్య పై వేగంగా 21.8 శాతం పాయింట్ల మెరుగుదలలో ఈ ప్రయత్నాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా సబ్సిడీతో కూడిన వంట ఇంధనాన్ని అందించడం వల్ల జీవితాల్లో సానుకూల మార్పులు వచ్చాయి, వంట ఇంధనం కొరతలను తగ్గించడంలో14.6 శాతం పాయింట్లు మెరుగుపడ్డాయి. సౌభాగ్య, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన, మరియు సమగ్ర శిక్ష వంటి కార్యక్రమాలు కూడా దేశంలో బహుమితీయ పేదరికాన్ని గణనీయంగా తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషించాయి. ముఖ్యంగా విద్యుత్తు, బ్యాంకు ఖాతాలు మరియు త్రాగునీటి సమస్య లో చాలా తక్కువ రేట్ల ద్వారా సాధించిన అద్భుతమైన పురోగతి, పౌరుల జీవితాలను మెరుగుపరచడానికి మరియు అందరికీ ఉజ్వల భవిష్యత్తును అందించడానికి ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. బలమైన ఇంటర్‌లింకేజ్‌లతో విభిన్నమైన ప్రోగ్రామ్‌లు మరియు కార్యక్రమాలలో స్థిరమైన అమలు ద్వారా బహుళ సూచికల అంతటా సమస్యలను గణనీయంగా తగ్గించడానికి దారితీసింది.

భారతదేశం యొక్క బహుమితీయ నివేదిక ప్రకారం పేదల సంఖ్య 2015-16లో 24.85% నుండి 2019-2021లో 14.96%కి 9.89 శాతం పాయింట్ల గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 32.59% నుండి 19.28%కి వేగంగా క్షీణించింది. అదే సమయంలో, పట్టణ ప్రాంతాల్లో పేదరికం 8.65% నుండి 5.27%కి తగ్గింది. ఉత్తరప్రదేశ్ పేదల సంఖ్యలో అతిపెద్ద క్షీణతను నమోదు చేసింది, 3.43 కోట్ల మంది బహుమితీయ పేదరికం నుండి తప్పించుకున్నారు. 36 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు 707 అడ్మినిస్ట్రేటివ్ జిల్లాలకు బహుమితీయ పేదరిక అంచనాలను అందిస్తూ, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా మరియు రాజస్థాన్ రాష్ట్రాల్లో బహుమితీయ పేదల నిష్పత్తిలో వేగంగా తగ్గుదల కనిపించిందని నివేదిక పేర్కొంది.

# బీఆర్ఎస్ ఎంఎల్ఏ రెడ్యానాయక్‌కు నిరసన సెగల



మహబూబాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డోర్నకల్ బీఆర్ఎస్ ఎంఎల్ఏ రెడ్యానాయక్‌కు నిరసన సెగల తగిలింది. కురవి మండలం బాలుతండాలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గ్రామస్థులు అడ్డుకున్నారు. రెడ్యానాయక్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. 30 ఏళ్లు ఎమ్మెల్యేగా చేసిన తమరు తమ మా గ్రామానికి ఏం చేశావో చెప్పాలని ఊరి పొలిమేర్లోనే ఆయనను ప్రజలు నిలదిశారు. గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్నారు.

# బహుజనుల రాజ్యాధికారాన్ని సాదిద్దాం

### బహుజనులారా ఏకంకండి – జిలుకర రవికుమార్, బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు

### పెద్దవంగర మండలం నూతన అధ్యక్షునిగా రాంపాక కిరణ్

మహబూబాబాద్, జులై 18:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనను అంతం చేసి బహుజన రాజ్యాధికారం సాధించుకుందామని,పాలకుర్తి గడ్డమీద నీలి జెండా ఎగరవేసి ఆధిపత్య పార్టీల అహంకారాన్ని చిత్తు చేయడానికి బహుజనులంతా ఏకం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం బీఎస్పీ ఇంచార్జీ సోమారపు ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దవంగర బీఎస్పీ నూతన మండల కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నీర్మాల రత్నం,బసవల్ల సిద్దయ్య, పడమటింటి భాస్కర్, ఈదునూరి ప్రసాద్ సమక్షంలో పెద్దవంగర మండల అధ్యక్షుడిగా నియమితులైన రాంపాక కిరణ్,నూతన సభ్యులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి మరింత పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో ఆధిపత్య వర్గాలే రాజ్యమేలుతూ బహుజనులకు చేసిందేమీ లేదని, మభ్య పెట్టుడం తప్ప కనీస మౌళిక వసతులు కల్పించలేని అహంకారపూరితమైన పాలకులకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. పాలకుర్తి గడ్డ నుంచి నీలి జెండాను ఎగరవేసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోడానికి బహుజనులంతా ఏకం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో చిలుముల క్రిష్ణ, రాపాక అనిల్ కుమార్, చిలుముల రంజీత్, పెద్దవంగర నూతన కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

×పెద్దవంగర మండలం బీఎస్పీ నూతన కమిటీ సభ్యులు×

మండల అధ్యక్షులుగా రాంపాక కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జాటోత్ అనిల్ నాయక్, కోశాధికారిగా చిలుక మల్లేష్, కార్యదర్శిగా రాంపాక బిక్షం, సోషల్ మీడియా ఇంచార్జీగా చిలుక శ్రీకాంత్ నియమితుల య్యారు.

# టిడిపితో కలిసే పోటీ చేస్తాం - పవన్ కల్యాణ్

అమరావతి, జులై 18: వైసిపిని గద్దె దింపే లక్ష్యంతోనే టిడిపితో కలసి పోటీ చేస్తామని జనసేనాని పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు.. విపక్షాల ఓట్లు చీలకుండా ఉండాలనేది తమ పార్టీ విధామని తెలిపారు. . టీడీపీ, జనసేన, బీజేపీ కలిసే పోటీచేస్తాయని అంటూ పరోక్ష సందేశం పంపారు.. . ఎన్డీయే మిత్రపక్షాల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన పవన్ కల్యాణ్ పొత్తులపై మాట్లాడుతూ, వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండాలన్నది జనసేన విధానం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులతో 2014లో కలిసి పోటీ చేశాయని.. 2019లో విడిపోవడం జరిగిందన్నారు. మళ్లీ బీజేపీ, జనసేన కలిసినా.. టీడీపీ, బీజేపీ మధ్య అండర్‌స్టాండింగ్ ఇష్యూ ఉందన్నారు. వాళ్ల సమస్యలపై మాట్లాడటం సరికాదన్న పవన్ కల్యాణ్ కచ్చితంగాఅందరం కలిసి పోటీ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంపై కూడా పవన్ స్పందిస్తూ, సీఎం ఎవరనేది సమస్య కాదన్న అంటూ జనసేన కేడర్ తనను సీఎంగా చూడాలనుకుంటున్నారన్నారు. క్షేత్రస్థాయిలో బలాబలాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు.. ఎన్నికల సమయంలో సీఎం అభ్యర్థిపై స్పష్టత వస్తుందన్నారు. తమ ప్రాధాన్యత కేవలం వైసీపీని ఓడించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమేనని పవన్ స్పష్టం చేశారు.జగన్ పాలనపై మాట్లాడుతూ, ఆధార్ లాంటి వ్యక్తిగత డేటా ఎందుకు ఇవ్వాలని చర్చ జరుగుతున్న సమయంలో ఏపీలో నెలకు ఐదు వేలకు రిక్రూట్ చేసిన ప్రైవేటు వ్యక్తులు డేటా సేకరిస్తున్నారని ఆరోపించారు . ఐరిష్, ఆధార్, బ్యాంక్ అకౌంట్స్ లాంటి సెన్సిటివ్ డేటాను తెలంగాణలో స్టోర్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఇష్యూ ఉందన్నారు. మౌలిక వసతులు పూర్తిగా లేవని, రైతులకు మద్దతు ధర రావడం లేదన్నారు పవన్. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు రావడం లేదు.

# పాపం ఈ పిచ్చి తల్లి..

### –కొడుకు జీవితం బాగుండాలని బస్సు కింద పడి చనిపోయింది..!



చెన్నయ్ జూలై 18 (ఎక్సం ప్రెస్ న్యూస్ );: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయింది. ఈ 75 ఏళ్లలో మన దేశం అన్ని విధాలుగా అభివ?ద్ధి చెందిందని నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ ఏం లాభం? 75 ఏళ్ల మన స్వతంత్ర భారతంలో చదువుకోవడానికి ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి. ఉచిత విద్య అందిస్తున్నామని ప్రభుత్వాలు ఎంత గొప్పగా చెప్పుకుంటున్న నాణ్యమైన విద్య కోసం కార్పొరేట్ విద్యా సంస్థలకు నోట్ల కట్టలు కుమ్మరించక తప్పడం లేదు. మధ్య తరగతి ప్రజలు తమ పిల్లలను చదివించుకోవడానికి నానా తిప్పలు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే తన పిల్లలను చదివించుకోవడానికి ఓ తల్లి తీసుకున్న నిర్ణయం గుండె తరుక్కుపోయేలా చేసింది. ఇన్నాళ్లు మనం తల్లి ప్రేమను చాటి చెప్పే ఎన్నో ఘటనలు చూశాం. కానీ ఈ తల్లి ప్రేమ వాటన్నింటిని మించిపోయింది. కన్న కొడుకు చదువు కోసం, బంగారు భవిష్యత్ కోసం ఈ తల్లి ఏకంగా తన ప్రాణాన్నే పణంగా పెట్టింది. కొడుకుకు నాణ్యమైన విద్యను అందేలా చూసేందుకు ఓ తల్లి ప్రాణం తీసుకునే దుస్థితి రావడం మన దేశానికే సిగ్గు చేటుగా నిలిచింది.వివరాల్లోకి వెళ్తే.. తమిళనాడులోని సేలంలో రెండవ అగ్రహారం వీధిలో పాపాతి అనే మహిళ నివసిస్తుంది. ఆమెకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. 18 సంవత్సరాల క్రితమే భర్తతో విడిపోయిన పాపాతి అప్పటి నుంచి పిల్లలను తానే పెంచి పెద్ద చేసింది. 46 ఏళ్ల పాపాతి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తుంది. ఆమెకు నెలకు రూ. 10 వేలు జీతం అందుతుంది. ఆ జీతంతోనే కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను చదివించుకుంటుంది. ప్రస్తుతం కూతురు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతుండగా.. కొడుకు ఓ ప్రైవేట్ కళాశాలలో డిప్లొమా చదువుతున్నాడు.ఇలా హాయిగా గడిచిపోతున్న వారి జీవితంలో ప్రైవేట్ కళాశాల ఫీజుల రూపంలో పెను ప్రమాదం ముంచుకొచ్చింది. కొడుకు కళాశాల ఫీజ్ కట్టడానికి రూ.45 వేలు అవసరమయ్యాయి. రూ.10 వేల జీతంతోనే ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పాపాతికి ఒకే సారి 45 వేల రూపాయలు తీసుకురావడం తలకు మించిన భారంగా మారిపోయింది. కళాశాల ఫీజు కట్టకుంటే కొడుకు చదువు ఆగిపోయే ప్రమాదం ఉండడంతో తనలో తానే తీవ్ర ఆవేదనకు గురైంది. తాను పడిన కష్టాలు తన పిల్లలు పడడానికి వీల్లేదని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆగకూడదని భావించింది. ఎలాగైనా కళాశాల ఫీజు కట్టాలనే ఉద్దేశంతో తెలిసిన వారందరినీ అప్పు అడిగింది. కానీ ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీనికి తోడు ఇప్పటికే ఉన్న అప్పులు పెరిగిపోవడం, తన కుమార్తె వివాహం చేసే భారం కూడా ఉండడంతో పాపాతి తనలో తానే కుమిలిపోయింది. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తూ చనిపోతే ప్రభుత్వం రూ.45 వేలు నష్టపరిహారం చెల్లిస్తుందని ఆమెకు ఎవరో చెప్పారు.దీంతో పాపాతి ఒక ఉపాయం ఆలోచించింది. "నేను బస్సు కింద పడిపోయి చనిపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. దాంతో నా కొడుకు కళాశాల ఫీజు కట్టి చదువుకుంటాడు. నా ప్రాణం పోయినా పర్వాలేదు. కానీ నా పిల్లల చదువు ఆగకూడదు'' అని నిర్ణయించుకుంది. దీంతో జూన్ 18న బస్సు కింద పడి చనిపోయింది. పాపాతి బస్సు కింద పడిన వీడియో సీసీ కెమెరాల్లో రికార్డులైంది. ఈ వీడియోను ఓ వ్యక్తి ట్విట్టర్‌లో అప్‌లోడ్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో కనిపిస్తున్న దాని ప్రకారం సదరు మహిళ రోడ్డుకు ఒక వైపుగా నడుచుకుంటూ వెళ్తోంది. ఇంతలోనే ఒక బస్సు వేగంగా అటుగా వచ్చింది. వెంటనే ఆ బస్సుకు అడ్డుగా ఆమె వెళ్లింది. దీంతో బస్సు వేగంగా ఢీకొట్టింది. ఆ ఘటనతో బస్సు డ్రైవర్ కూడా బస్సునే అక్కడే ఆపేశాడు. బస్సు కింద పడిన మహిళ అక్కడికక్కడే కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పాపాతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిజానికి అంతకుముందే రెండు మూడు సార్లు పాపాతి వేరే వాహనాల కింద పడడానికి ప్రయత్నించింది. కానీ స్వల్ప గాయాలతో బయటపడింది.ప్రమాదం అనంతరం సేలం టౌన్ పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని మొదట భావించారు. ఈ క్రమంలోనే డ్రైవర్‌పై ఐపీసీ సెక్షన్‌లు 279 (బహిరంగ మార్గంలో ర్యాష్ డ్రైవింగ్ లేదా రైడింగ్), 304 (ఎ) (నిర్లక్ష్యం వల్ల మరణానికి కారణం) కింద కేసు నమోదు చేశారు. కానీ ఆ తర్వాత విచారణలో అసలు నిజాలు తెలుసుకుని ఆశ్చర్యపోయారు. పాపాతి ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయారు. ఏది ఏమైనా ప్రైవేట్ కళాశాల ఫీజు కట్టలేక ఓ తల్లి ఆత్మహత్య చేసుకోవాల్సి రావడం మన దేశంలో విద్య ఎంత ఖరీదైన వ్యాపారంగా మారిందో కళ్లకు కట్టింది. బిడ్డల చదువు కోసం కన్న తల్లి ప్రాణం పోగొట్టుకోవాల్సిన పరిస్థితి రావడం శోచనీయం.

# ఆయిల్ 2023 (విశ్లేషణ మరియు అంచనా 2028) మధ్యకాలిక మార్కెట్ నివేదిక విడుదల చేసిన ఐఈఏ

న్యూఢిల్లీ, జులై 18:పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పిపిఎసి) సహకారంతో ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఎ) రూపొందించిన ఆయిల్ 2023 మధ్యకాలిక మార్కెట్ నివేదిక విడుదల అయ్యింది.ఐఇఎ ఆయిల్ 2023 - సప్లై అండ్ డిమాండ్ డైనమిక్స్ టు 2028 పేరిట రూపొందిన నివేదిక విడుదల కార్యక్రమంలో భారతదేశానికి చెందిన ప్రముఖ చమురు, గ్యాస్ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

విడుదల కార్యక్రమంలో మాట్లాడిన పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్ " ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోల్చి చూస్తే భారతదేశంలో ఇంధన డిమాండ్ వేగంగా పెరుగుతోంది. .పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వల్ల పెరుగుతున్న జనాభా వల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగుతుందని ఆశిస్తున్నారు." అని అన్నారు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో పెట్రోలియం ఉత్పత్తుల మొత్తం వినియోగం 223 ఎంఎంటిగా ఉందని శ్రీ పంకజ్ జైన్ తెలిపారు. అంతకుముందు సంవత్సరంతో పోల్చి చూస్తే ఇంధన వినియోగం 12% పెరిగిందన్నారు. . 2022-23 లో అత్యంత ఎక్కువగా హెచ్ఎస్డి 85.9 ఎంఎంటీల మేరకు వినియోగం అయ్యిందన్నారు. ఎంఎస్ 34.9 ఎంఎంటీ ల వినియోగం అయ్యిందన్నారు. హెచ్ఎస్డి వినియోగం 12.1 శాతం, ఎంఎస్ వినియోగం 13.4% పెరిగిందని వివరించారు.

హెచ్ఎస్డి,ఎంఎస్ వినియోగం కరోనాకు ముందు జరిగిన వినియోగానికి మించి ఉన్నాయని శ్రీ జైన్ తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఇంధన వినియోగం జరగడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని శ్రీ జైన్ వెల్లడించారు.. ప్రస్తుత సంవత్సరంలో కూడా వృద్ధి జోరు కొనసాగుతోందిని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రపంచంలో 4 వ అతిపెద్ద చమురు ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం గుర్తింపు పొందిందని తెలిపిన శ్రీ జైన్ భారతదేశం అతిపెద్ద ఎల్ఎన్జి టెర్మినల్ సామర్థ్యం కలిగిన దేశంగా , 4 వ అతిపెద్ద ఆటో మార్కెట్ , 3 వ అతిపెద్ద బయో ఇంధనాల ఉత్పత్తిదారుగా స్థానం సాధించింది అని కార్యదర్శి పెట్రోలియం తెలిపారు. కర్బన ఉద్గారాలు తగ్గించే అంశంపై దృష్టి సారించిందని ఆయన అన్నారు.దీనిలో భాగంగా ఇప్పటికే పెట్రోల్ లో 12% ఇథనాల్ మిశ్రమాన్ని సాధించామని 2025 నాటికి 20% బ్లెండింగ్ లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు.

ప్రపంచ చమురు డిమాండ్ వృద్ధి మందగిస్తుందని అంచనా వేసిన ఐఈఏ నివేదిక 2028 నాటికి డిమాండ్ దాదాపు ఆగిపోతుంది అని పేర్కొంది. ఇంధన భద్రత కోసం క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ వైపు వేగంగా మారడం దీనికి ప్రధాన కారణం అని నివేదికలో పేర్కొన్నారు. పెట్రో కెమికల్ విమానయాన రంగం నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పటికీ 2023 లో వార్షిక డిమాండ్ వృద్ధి 2.4 ఎంబి / డి నుండి 2028 లో కేవలం 0.4 ఎంబి / డికి తగ్గుతుంది అని భావిస్తున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, జీవ ఇంధనాల వృద్ధి, ఇంధన పొదుపు మెరుగుపడటంతో 2026 తర్వాత రవాణాకు చమురు వాడకం తగ్గుతుంది అని నివేదిక పేర్కొంది. అయితే, కొన్ని దేశాలు ముఖ్యంగా చైనా, భారతదేశంలో వినియోగం అంచనాల మేరకు పెరుగుతుందని పేర్కొన్నారు.

2022-28 లో పెరుగుదలలో మూడొంతులు ఆసియా దేశాల్లో ఉంటుంది అని ఐఈఏ లోని చమురు పరిశ్రమ, మార్కెట్ విభాగం అధిపతి టోరిల్ బోసోని అన్నారు, 2027 నాటికి వృద్ధిలో చైనాను భారత్ అధిగమిస్తుంది అని ఆయన వెల్లడించారు. .జీవ ఇంధనాలు వంటి ప్రత్యామ్నాయ స్వచ్ఛమైన ఇంధనాలు 2028 నాటికి కొత్త ద్రవ ఇంధన సరఫరా అవసరాల్లో 10% అందిస్తాయని భావిస్తున్నారు. 2022 నుంచి 2028 వరకు బయో ఫ్యూయెల్ ఉత్పత్తి దాదాపు 600 కేబీ/ డీకి పెరుగుతుంది అని నివేదిక పేర్కొంది. బ్రెజిల్, ఇండోనేషియా, భారత్ సంయుక్తంగా 70 శాతం సమకూర్చే అవకాశం ఉందని నివేదిక తెలిపింది.

చమురు, గ్యాస్ అన్వేషణ, వెలికితీత మరియు ఉత్పత్తిలో ప్రపంచ పెట్టుబడులు గరిష్ట స్థాయికి చేరుకుంటాయని ఐఇఎ నివేదిక అంచనా వేసింది, ఇది సంవత్సరానికి 11% పెరిగి 2023 నాటికి 528 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఒపెక్ + కూటమి వెలుపల చమురు ఉత్పత్తి దేశాలు మధ్య కాలికంగా ప్రపంచ సరఫరా సామర్థ్యాన్ని పెంచే ప్రణాళికలపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి, అమెరికా , బ్రెజిల్ , గయానా నేతృత్వంలో 2028 నాటికి 5.1 ఎంబి / డి పెరుగుతుందని భావిస్తున్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాక్ లు ఒపెక్ + లో సామర్థ్య పెంపు ప్రణాళికలలో ముందంజలో ఉన్నాయి.

ఈ స్థాయి పెట్టుబడులు కొనసాగితే, భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి తగిన చమురు ఉత్పత్తి అవుతుంది అని నివేదికలో పేర్కొన్నారు., నికర సున్నా ఉద్గారాల మార్గంలోకి వచ్చే ప్రపంచంలో ఇది అవసరమైన మొత్తానికి మించి పెట్టుబడులు ఉంటాయని అంచనా వేశారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కారెక్కిన కాంగ్రెస్ నేతలు-ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, జులై 18: భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఇవాళ పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుపతి, బండి సదానందం, పనాస రాజేందర్, కారుకూరి రాజేశం,తిలక్, శ్రీనివాస్, లచ్చయ్య, రవీందర్, రాజేశం, వీరయ్య, శ్రీనివాస్,మోగిళి, ప్రశాంత్, లింగయ్య, బుచ్చయ్య, మధుకర్, మొండయ్య, రవి, రవీందర్, సమ్మయ్య, బాలమల్లు, ప్రేమయ్య,రాజయ్య, వెంకటేష్, సతీష్, కిరణ్, నరేష్,రవి చందు లకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ? దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ప్రతిపక్షాలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో గులాబీ దండులోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య, పీఏసీ ఛైర్మెన్ గజావెల్లి పురుషోత్తం, పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ జెట్టి దేవేందర్, కన్వీనర్ మెడుదుల రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ వెలుతురు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ బీసగోని రమేష్, కరబూజ శ్రీనివాస్,బండి రమేష్, తమ్మిశెట్టి నాగభూషణం, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులిరామన్న గూడెం హాస్టల్‌ను సందర్శించిన పోలవరం డీఎస్పీ

అమరావతి, జులై 18: బుట్టాయిగూడెం మండలం పులిరామన్న గూడెంను పోలవరం డీఎస్పీ లతా కుమారి మంగళవారం సాయంత్రంతన సిబ్బందితో సందర్శిచారు.

ఇటీవల 4వ తరగతి బాలుడు హత్యకు గురైన నేపథ్యంలో వసతి గృహం, స్కూల్ లోని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల్లో ఆత్మస్థైర్యం కల్పించేందుకు డీఎస్పీ ప్రయత్నం చేశారు. కాగా వసతి గృహంలో ఉన్న 125 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు లతా కుమారు పంపిణీ చేశారు.

# పోర్ట్ బ్లేయర్‌లో వీర్ సావర్ కర్ అంతర్జాతీయ విమానాశ్రయం యొక్క క్రొత్త ఏకీకృత టర్మినల్ భవనాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 18:పోర్ట్ బ్లేయర్ లోని వీర్ సావర్ కర్ అంతర్జాతీయ విమానాశ్రయం లో నూతనం గా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ బిల్డింగు ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించారు. సుమారు 710 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయం కలిగిన నూతన టర్మినల్ భవనం ప్రతి ఏటా దాదాపు గా 50 లక్షల మంది ప్రయాణికుల రాక పోకల కు అనువు గా రూపుదిద్దుకొన్నది.

సభ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న జరుగుతున్న కార్యక్రమం పోర్ట్ బ్లేయర్ లో అవుతున్నప్పటికీ కూడా ను యావత్తు దేశ ప్రజలు ఈ కేంద్ర పాలిత ప్రాంతానికేసి ఆసక్తి గా చూస్తున్నారని పేర్కొన్నారు. దీనికి కారణం వీర్ సావర్ కర్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచాలన్న డిమాండు నెరవేరుతుండడమే. ఈ కార్యక్రమం లో పాలుపంచుకోవాలన్న కోరిక తనలోనూ ఉందని ప్రధాన మంత్రి అన్నారు. దీనికి కారణం పౌరుల ముఖాల లో సంతోషాన్ని, ఉల్లాసభరితమైన వాతావరణాన్ని తాను సైతం స్వయం గా అనుభూతి చెందగలిగే వాడి ని కదా అని ఆయన అన్నారు. ''అండమాన్ ను దర్శించదలచుకొన్న వ్యక్తులు కూడా అక్కడి విమానాశ్రయానికి అధిక సామర్థ్యం ఉండాలన్న డిమాండు ను వ్యక్తపరిచారు'' అని ఆయన అన్నారు.

పోర్ట్ బ్లేయర్ లో విమానాశ్రయం సదుపాయాల విస్తరణ సంబంధి అభిలాష అంతకంతకు అధికం అవుతూ ఉండడాన్ని గురించి ప్రధాన మంత్రి ఇంకా కాస్త వివరం గా మాట్లాడుతూ, ఇంతవరకు ఇప్పుడు ఉన్న టర్మినల్ 4,000 మంది యాత్రికుల అవసరాల ను తీర్చగలిగేది, అయితే క్రొత్త టర్మినల్ ఈ సంఖ్య ను 11,000 కు తీసుకు పోయిందని, మరి ప్రస్తుతం ఈ విమానాశ్రయం లో ఏ కాలం లో అయినా పది విమానాల ను నిలిపి ఉంచవచ్చు అన్నారు. మరిన్ని విమానాలు మరింత మంది యాత్రికులు ఈ ప్రాంతాని కి మరిన్ని కొలువులను తీసుకు వస్తాయి సుమా అని ఆయన అన్నారు. పోర్ట్ బ్లేయర్ లో నూతన టర్మినల్ భవనం ప్రయాణ సౌలభ్యాన్ని, వ్యాపారం చేయడం లో సౌలభ్యాన్ని మరియు కనెక్టివిటీ ని పెంచుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశం లో ఆదివాసీ ప్రాంతాలు మరియు ద్వీపాలు ఎంతో కాలంపాటు అభివృద్ధి కి నోచుకోకుండా మిగిలాయి అని ప్రధాన మంత్రి అంటూ "భారతదేశం లో చాలా కాలం పాటు అభివృద్ధి యొక్క లక్ష్యం పెద్ద నగరాల కు పరిమితం అయింది" అన్నారు. గడచిన తొమ్మిది సంవత్సరాల లో, వర్తమాన ప్రభుత్వం గత కాలం లోని ప్రభుత్వాల పొరపాటుల ను అత్యంత సూక్ష్మగ్రాహ్యత తో సరిదిద్దడం ఒక్కటే కాకుండా ఒక సరిక్రొత్త వ్యవస్థ ను కూడా తీసుకు వచ్చింది అని ఆయన అన్నారు. "భారతదేశం లో అన్ని వర్గాల ను కలుపుకొని పోయేటటువంటి ఒక నవీన అభివృద్ధి నమూనా తెర మీదకు వచ్చింది. ఆ నమూనా యే 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ అభివృద్ధి నమూనా అనేది ఎంతో సమగ్రం అయినటువంటిది. దీనిలో ప్రతి ఒక్క ప్రాంతం మరియు సమాజం లోని ప్రతి వర్గం అభివృద్ధి తో పాటు విద్య, ఆరోగ్యం మరియు కనెక్టివిటీ ల వంటి జీవనాని కి సంబంధించిన ప్రతి ఒక్క అంశం కలిసివుంది అని ఆయన వివరించారు.

గత తొమ్మిదేళ్ళ లో అండమాన్ లో అభివృద్ధి తాలూకు ఒక క్రొత్త కథ ను వ్రాయడమైంది అని ప్రధాన మంత్రి అన్నారు. మునుపటి ప్రభుత్వం హయాం లో తొమ్మిది సంవత్సరాల లో అండమాన్ మరియు నికోబార్ 23,000 కోట్ల రూపాయల బడ్జెటు ను అందుకోగా, ప్రస్తుత ప్రభుత్వం యొక్క తొమ్మిదేళ్ళ పాలన లో సుమారు 48,000 కోట్ల రూపాయల బడ్జెటు ను అండమాన్ మరియు నికోబార్ కు కేటాయించడం జరిగింది. అదే విధం గా, ఇదివరకటి ప్రభుత్వం యొక్క తొమ్మిది సంవత్సరాల ఏలుబడి లో 28,000 కుటుంబాల కు నల్లా నీరు అందించడం జరగగా, గడచిన తొమ్మిది సంవత్సరాల లో ఈ సంఖ్య 50,000 గా ఉంది అని ఆయన అన్నారు. ప్రస్తుతం అండమాన్ మరియు నికోబార్ ప్రాంతం లో ప్రతి ఒక్కరు ఒక బ్యాంకు ఖాతా ను మరియు వన్ నేశన్, వన్ రేషన్ కార్డు సదుపాయాన్ని కలిగి ఉన్నారని ప్రధాన మంత్రి చెప్పారు. పోర్ట్ బ్లేయర్ లో వైద్య చికిత్స కళాశాల ఏర్పడడాని కి కూడా వర్తమాన ప్రభుత్వం బాధ్యత తీసుకుంది. అదే అంతకు పూర్వం ఈ కేంద్ర పాలిత ప్రాంతం లో మెడికల్ కాలేజీ ఏదీ లేదు అని ఆయన అన్నారు. ఇంతకు ముందు ఇంటర్ నెట్ అచ్చం గా మానవ నిర్మిత ఉపగ్రహాల పైన ఆధారపడి ఉండేది. ప్రస్తుతం వర్తమాన ప్రభుత్వం సముద్రం అంతర్భాగంలో వంద ల కిలో మీటర్ ల కొద్దీ ఆప్టికల్ ఫైబర్ ను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకుంది అని ఆయన చెప్పారు.

ఈ సదుపాయాల విస్తరణ అనేది ఇక్కడ పర్యటన కు వేగగతి ని ఇస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. మొబైల్ కనెక్టివిటీ, ఆరోగ్య రంగ సంబంధి మౌలిక సదుపాయాల కల్పన, విమానాశ్రయం, ఇంకా రహదారులు.. ఇవి సందర్శకుల రాక ను ప్రోత్సహించేవే అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కారణం గా యాత్రికుల సందర్శన లు 2014 వ సంవత్సరం తో పోల్చి చూసినప్పుడు రెట్టింపు అయ్యాయి అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. అడ్ వెన్చర్ టూరిజం సైతం వర్ధిల్లుతున్నది, మరి తత్సంబంధి సంఖ్య లు రాబోయే సంవత్సరాల లో అనేక రెట్లు పెరుగుతాయి అని ఆయన అన్నారు.''అండమాన్ ప్రాంతం అభివృద్ధి మరియు వారసత్వం చెట్టపట్టాల్ వేసుకొంటున్న ఒక మహామంత్రం తాలూకు సజీవ తార్కాణం గా మారిపోతున్నది" అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. ముప్వన్నెల పతాకం ఎర్ర కోట లో ఎగురవేయడాని కంటే పూర్వమే అండమాన్ లో రెప రెప లాడింది. అయినప్పటికీ ఆ దీవి లో బానిసత్వం తాలూకు సంకేతాల ను గమనించవచ్చును అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఒకప్పుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన స్థలం లోనే జాతీయ జెండా ను ఎగురవేసే అవకాశం దక్కినందుకు ప్రధాన మంత్రి తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు. రాస్ ఐలండ్ ను నేతాజీ సుభాష్ ఐలండ్ గా, హేవలాక్ ఐలండ్ ను స్వరాజ్ ఐలండ్ గా, నీల్ ఐలండ్ ను శహీద్ ఐలండ్ గా సరిక్రొత్త గా నామకరణం చేసింది ప్రస్తుత ప్రభుత్వమే అని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించారు. 21 దీవుల కు పరమ వీర చక్ర పురస్కార గ్రహీత ల పేరుల ను పెట్టిన సంగతి ని సైతం ఆయన గుర్తు కు తెచ్చారు. "అండమాన్, నికోబార్ దీవుల అభివృద్ధి దేశ యువత కు ఒక ప్రేరణాధారం గా అయింది" అని ఆయన అన్నారు.

భారతీయుల సామర్థ్యాల విషయం లో ఎలాంటి అనుమానం లేదు, ఈ కారణం గా భారతదేశం స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం గత 75 సంవత్సరాల లో నూతన శిఖరాల ను అందుకొని ఉండాల్సింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఏమైనా అవినీతి మరియు వంశవాద రాజకీయాలు సామాన్య పౌరుల బలాల కు సర్వదా అన్యాయం చేస్తూ వచ్చాయి అని ఆయన అన్నారు. కొన్ని పార్టీ లు అనుసరించిన అవకాశవాద రాజకీయాల ను గురించి కూడా ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. కులవాద ప్రధాన రాజకీయాల ను మరియు అవినీతి ని ఆయన విమర్శించారు. అవినీతి ఛాయలు ముసిరిన వ్యక్తుల ను, అటువంటి వారు కొన్ని సందర్భాల లో జామీను పై ఉన్నా గాని చివరకు దోషిగా తేలిన వారి ని సహించడాన్ని సైతం ఆయన విమర్శించారు. రాజ్యాంగాన్ని బందీ గా చేసే మనస్తత్వాన్ని ఆయన గర్హించారు. అటువంటి శక్తులు స్వార్థపరమైనటువంటి కుటుంబ ప్రయోజనాల పైనే శ్రద్ధ వహించాయి అని ఆయన అన్నారు. రక్షణ రంగం లో మరియు స్టార్ట్-అప్ రంగం లో భారతదేశాని కి చెందిన యువతీ యువకుల లో గల బలాన్ని గురించి శ్రీ నరేంద్ర మోదీ నొక్కి చెప్పారు. యువత లో ఉన్న ఈ బలాని కి ఎటువంటి న్యాయం జరగకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు.

దేశం యొక్క అభివృద్ధి కోసం మనల ను మనం అంకితం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచం లో అపూర్వమైనటువంటి పురోగతి ని సాధించిన దీవులు మరియు చిన్న కోస్తా తీర ప్రాంత దేశాల కు సంబంధించిన ఉదాహరణ లు ఎన్నో ఉన్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రగతి మార్గం లో సవాళు ్ళ ఉన్నప్పటికీ అభివృద్ధి అనేది అన్ని రకాలైన పరిష్కారాల తో తరలి వస్తుంది అని ఆయన పేర్కొన్నారు. అండమాన్, నికోబార్ దీవుల లో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆ ప్రాంతాన్ని అంతటి ని మరింత పటిష్ఠ పరచ గలుగుతాయన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

కనెక్టివిటీ సంబంధి మౌలిక సదుపాయాల కల్పన ను పెంపొందింప చేయడం అనేది ప్రభుత్వం యొక్క ప్రాధాన్యం గా ఉంటూ వస్తోంది. సుమారు గా 710 కోట్ల రూపాయలు ఖర్చు తో నిర్మించినటువంటి క్రొత్త ఏకీకృత టర్మినల్ భవనం యొక్క ప్రారంభం ఈ కేంద్ర పాలిత ప్రాంతం లో కనెక్టివిటీ ని వృద్ధి చెందింప చేయడం లో కీలక పాత్ర ను పోషించగలదు. ఇంచు మించు 40,800 చదరపు మీటర్ ల మొత్తం నిర్మాణ క్షేత్రాన్ని కలిగివున్నటువంటి ఈ క్రొత్త టర్మినల్ భవనం ప్రతి సంవత్సరం ఇంచుమించు 50 లక్షల యాత్రికుల రాక పోకల ను సంబాళించగలిగే సామర్థ్యాన్ని కలిగివుంటుంది. పోర్ట్ బ్లేయర్ విమానాశ్రయం లో బోయింగ్-767- 400 రకం విమానాలు రెండు మరియు ఎయర్ బస్-321 రకం విమానాలు రెండు ఆగేందుకు అనువుగా ఉండే ఒక ఏప్రన్ ను 80 కోట్ల రూపాయల ఖర్చు తో ఈ నిర్మించడం జరిగింది. దీని ద్వారా ఈ విమానాశ్రయం ఇక ఏక కాలం లో పది విమానాల ను నిలిపి ఉంచే సామర్థ్యాన్ని కలిగివుంటుంది.

ప్రకృతి నుండి ప్రేరణ ను పొందిన దీని వాస్తుశిల్ప రచన సముద్రాన్ని మరియు దీవుల ను కళ్ళకు కడుతూ, ఒక చిప్ప ఆకారం లో కనిపిస్తూ ఉంటుంది. క్రొత్త విమానాశ్రయం యొక్క భవనం లో వేడిమి ప్రభావాన్ని తగ్గించడం కోసం డబల్ ఇన్సులేటెడ్ రూఫింగ్ సిస్టమ్, భవనం లోపల కృత్రిమ ప్రకాశాన్ని ఉపయోగించడాన్ని తగ్గించడం కోసం మరియు తగినంత మోతాదు లో సూర్య కాంతి వీలైనంత ఎక్కువ స్థాయి లో ప్రవేశించడం కోసం స్కైలైట్స్ ఏర్పాటు, ఎల్ఇడి లైటింగ్, వేడిమి ని తగ్గించే గ్లేజింగ్ వంటి స్థిరత్వం కలిగిన అనేకమైన ప్రత్యేకత లు ఉన్నాయి. ఈ భవనం లో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకు లో వాన నీటి ని ఒడిసిపట్టడం జరుగుతుంది. వ్యర్థ జలాల ను పూర్తి గా శుద్ధి చేసి లేండ్ స్కేపింగ్ కోసం తిరిగి ఉపయోగం లోకి తీసుకు రావడం తో పాటుగా ఆన్- సైట్ సీవేజి ట్రీట్ మెంట్ ప్లాంటు మరియు 500 కిలోవాట్ సామర్థ్యం కలిగిన సౌర శక్తి ప్లాంటు కూడా ఈ టర్మినల్ భవనం లో ఇతర విశిష్టతలు గా ఉన్నాయి. ఇవి దీవుల పర్యావరణం పై కనీస స్థాయి ప్రతికూల ప్రభావాన్ని కలుగజేయనున్నాయి.ప్రాచీనమైనటువంటి అండమాన్ మరియు నికోబార్ దీవుల కు ప్రవేశ ద్వారం గా ఉన్నటువంటి పోర్ట్ బ్లేయర్ పర్యటకుల కు చాలా లోకప్రియమైన గమ్య స్థలం గా ఉన్నది. ఈ సువిశాలమైన క్రొత్త ఏకీకృత టర్మినల్ గగనతల రాకపోకల ను పెంపొందింప చేయడం తో పాటు గా ఈ ప్రాంతం లో పర్యటన ను వృద్ధి చెందింప చేయడం లో సాయపడనుంది. దీనితో స్థానిక ప్రజల కు ఉద్యోగ అవకాశాలు ఎక్కువ గా లభించగలవు; అంతేకాదు, ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వ్యవస్థ కు ఉత్తేజాన్ని అందించడం లోనూ ఇది సాయపడగలదు.

## దాసోజు శ్రవణ్‌కు నోటీ దురుసు..పార్టీలు మారడం తిట్టడం అతని నైజం

**– పీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆగ్రహం**

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌పై పీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాసోజు శ్రవణ్ తన నోటీ దురుసుతో రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్‌ను దాసోజు శ్రవణ్ తిట్టలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని ఎవరు తిట్టకపోతే దాసోజు శ్రవణ్‌కు నిద్రపట్టనట్లు ఉందన్నారు. దాసోజు శ్రవణ్ పీఆర్పీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మళ్లీ బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే సమయంలో మళ్లీ బీఆర్ఎస్‌లోకి శ్రవణ్ వెళ్లారని అన్నారు. దాసోజు శ్రవణ్‌కు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పదవి ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ నేతలు దాటవేస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి గురించి అడిగితే తప్పా అని ప్రశ్నించారు. ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఎంబీసీ కార్పొరేషన్‌కు ఉనికి లేకుండా చేశారన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తున్న రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ప్రజలు క్షమించరన్నారు. దాసోజు శ్రవణ్ కేసీఆర్, కేటీఆర్‌ను ప్రశ్నించాలని.. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారంటూ అయోధ్య రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## ప్రతిపక్ష పార్టీలు తమ నూతన కూటమికి 'ఇండియా' అనే పేరు ఖరారు



బెంగళూరు జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఒకే వేదికపైకి వచ్చిన ప్రతిపక్ష పార్టీలు తమ నూతన కూటమికి 'ఇండియా' అనే పేరు ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఐ - ఇండియా, ఎన్ - నేషనల్, డి - డెమొక్రాటిక్, ఐ - ఇంక్లూజివ్, ఎ - అలయెన్స్ (ఐఎన్‌డీఐఏ)గా వర్ణించాయి. తెలుగులో చెప్పాలంటే.. భారత జాతీయ ప్రజాస్వామ్య సమష్టి కూటమిగా నిర్ణయించాయి. బెంగళూరులో సోమ, మంగళవారాల్లో జరుగుతున్న ప్రతిపక్ష పార్టీల సమావేశంలో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, జేడీయూ, ఆర్జేడీ, జేఎంఎం, ఎన్‌సీపీ శరద్ పవార్ వర్గం, శివసేన (యూబీటీ), సమాజ్‌వాదీ పార్టీ, ఆర్ఎల్‌డీ, అప్నాదళ్ (కే), నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఎం, సీపీఐ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఆర్ఎస్‌పీ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, ఎండీఎంకే, వీసీకే, కేఎండీకే, ఎంఎంకే, ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్ (ఎం), కేరళ కాంగ్రెస్ (జోసఫ్) పార్టీలు పాల్గొన్నాయి. రెండవ రోజయిన మంగళవారం కూటమి పేరుగా ఇండియాను ఖరారు చేశాయి. ఇండియా కూటమి తదుపరి సమావేశం ముంబైలో నిర్వహించేందుకు నిర్ణయించారు. అనంతరం కీలక నేతలు ప్రసంగించారు. కూటమిపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఎవరేమన్నారో చూద్దాం..

## ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షలకు పెంపు.. త్వరలో కొత్త డిజిటల్ కార్డులు

హైదరాబాద్, జులై 18: ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. అలాగే, ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రూపొందించి జిల్లాల్లోని లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా అందజేయనుంది. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ప్రస్తుతం ఉన్న పరిమితి రూ.2 లక్షలు సరిపోవడం లేదనీ, దీనిని పెంచాలని సీఎం కేసీఆర్‌కు అనేక విజ్ఞప్తులు అందాయి. దీంతో సీఎం ఆదేశాల మేరకు ప్రస్తుతం ఉన్న పరిమితిని పెంచాలని వైద్య,ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈమేరకు మంగళవారం జూబ్లిహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో బోర్డు మీటింగ్ నిర్వహించారు.

హెల్త్ సెక్రటరీ రిజ్వీ, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాచ్చి, సీఎం ఓఎస్డీ గంగాధర్, డీఎంఈ రమేశ్ రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, వీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో పాటు ఇతర వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నిమ్స్ స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా ఆరోగ్యశ్రీ కేసుల మెడికల్ ఆడిట్ నిర్వహణ త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించారు. కోవిడ్ సమయంలో ఎక్కడా చేయని విధంగా రికార్డు స్థాయిలో 856 బ్లాక్ ఫంగస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడిన కోఠి ఈఎన్టీ ఆసుపత్రికి రూ.కోటి 30 లక్షల అదనపు ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించింది.అలాగే, మూగ, చెవిటి పిల్లలకు చికిత్స అందించి బాగు చేసే కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ప్రస్తుతం కోఠి ఈఎన్టీ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నది. ఈ తరహా సేవలను ఎంజీఎం వరంగల్‌లోనూ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కేవలం 3 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఆ సంఖ్యను 103కు పెంచింది. వ్యయప్రయాసలకు ఓర్చి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నియోజకవర్గ పరిధిలోనే డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. దీంతో కిడ్నీ బాధితులకు ఇవి వరంగా మారాయి. మరింత నాణ్యంగా డయాలసిస్ సేవలు అందించేందుకు గాను ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షణ చేసే విధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి వినియోగించడానికి బోర్డు అనుమతించడం జరిగింది. దీంతో పాటు ఆరోగ్యశ్రీ రోగులకు ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ వినియోగానికి అనుమతి ఇచ్చింది. బయోమెట్రిక్ విధానం వల్ల కొంత ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించేందుకు ఈ విధానం తేవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు

## న్యూఢిల్లీలో నేడు, రేపు జీ20 గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటర్స్ సమ్మిట్





న్యూఢిల్లీ, జులై 18:ఉ20 ఈవెంట్‌గా గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటర్స్ సమ్మిట్ 2023 మొదటిసారిగా ఢిల్లీలో నిర్వహిస్తున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) 2023 జూలై 20, 21 తేదీల్లో న్యూఢిల్లీలోని మానేక్షా ఆడిటోరియంలో ఈ సదస్సును నిర్వహిస్తోంది.

కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా సోమవారం నాడు సమ్మిట్ లోగోను ఆ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్పి సింగ్ బఘేల్ సమక్షంలో ఆవిష్కరించారు. "ఇటలీలోని రోమ్ వెలుపల శిఖరాగ్ర సమావేశం జరగడం ఇదే తొలిసారి. గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటర్స్ సమ్మిట్ ఆహార భద్రతకు సంబంధించిన కీలకమైన అంశంపై దృష్టి సారిస్తుంది, ఆహార భద్రతకు అంత శ్రద్ధ అవసరం, " అని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా చెప్పారు. 40కి పైగా దేశాలకు చెందిన ఆహార నియంత్రణ సంస్థలు సహకరించడానికి, కలిసి పనిచేయడానికి ఈ సమ్మిట్ వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 30 అంతర్జాతీయ సంస్థలు, 25 అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు/ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

సామూహిక ప్రయత్నాల ద్వారా, ప్రపంచ ఆహార భద్రతా ప్రమాణాలు, మెరుగైన నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లు, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సురక్షితమైన, అధిక-నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించడానికి ఈ శిఖరాగ్ర సమావేశం ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటర్స్ సమ్మిట్‌ను ముఖ్యమైనదిగా, సందర్భోచితమైనదిగా అభివర్ణిస్తూ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్పి సింగ్ బాఘెల్ మాట్లాడుతూ, ''ఈ సమ్మిట్ భారతదేశం జీ20 ప్రెసిడెన్సీ- ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే ఇతివృత్తంతో సమలేఖనమైంది. భారతీయ సంప్రదాయం ఎల్లప్పుడూ సర్వే భవన్తు సుఖినః, ఈ శిఖరాగ్ర సమావేశం ఆ దిశలో ఒక ముందడుగు.

ఆహార భద్రత, నియంత్రణ అంశాలపై సమ్మిళిత నెట్‌వర్క్‌పై ప్రత్యేకంగా చర్చించేందుకు ఈ సదస్సు ఒక విలువైన వేదికను అందిస్తుంది; సమ్మతి అవసరాలపై సమర్థవంతమైన అవగాహన, ఆహార భద్రత నిబంధనలు/నిబంధనలపై ఉత్తమ పద్ధతులు, అనుభవాలు, విజయగాథల పరస్పర మార్పిడి; గ్లోబల్ రెగ్యులేటర్లు/ ఏజెన్సీల మధ్య సినర్జీలను స్థాపించడానికి సహకార వని ప్రాంతాలను గుర్తించే అవకాశాలను అన్వేషించండి; సమాచార భాగస్వామ్యం కోసం సాధనాలు మరియు సాంకేతికతలను అభివృద్ధి చేయండి అని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.

విస్తృత శ్రేణి దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, జాతీయ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ వాటాదారుల నుండి సమ్మిట్ క్రియాశీల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని భావిస్తున్నారు. జీ20 సభ్య దేశాలకు చెందిన ఆహార నియంత్రణ సంస్థలు ఈ సదస్సుకు హాజరవుతారు, ఆహార భద్రత వ్యవస్థలు, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడంలో తమ నిబద్ధతను ప్రదర్శిస్తారు. ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు, అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ , కోడెక్స్, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ), ఫెడరల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిస్క్ అసెస్‌మెంట్ (బిఐఆర్) (జర్మనీ), సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ వంటి అనేక ఆహార పరిశోధనా సంస్థలు, అప్లైడ్ న్యూట్రిషన్ (యుఎస్ఏ), హెల్త్ కెనడా, ఆస్ట్రేలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ అండ్ టెక్నాలజీ మొదలైనవి ఈ కార్యక్రమంలో తమ నైపుణ్యం, దృక్కోణాలను అందిస్తాయి.

ఇంకా, వాణిజ్య శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, వ్యవసాయ, ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (అపెడా), సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఎంపెడా), ఎగుమతి తనిఖీ మండలితో సహా జాతీయ వాటాదారులు (ఈఐసి), అనేక ఇతర వ్యక్తులు సమ్మిట్‌కు చురుకుగా సహకరిస్తారు, వారి సమిష్టి కృషిని, అందరికీ సురక్షితమైన, అధిక-నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించడంలో నిబద్ధతను ప్రదర్శిస్తారు.

ఆహార భద్రత సమాచారం, ప్రావృత, భాగస్వామ్యంలో విప్లవాత్మకమైన అనేక సంచలనాత్మక కార్యక్రమాల ప్రారంభానికి సమ్మిట్ సాక్షిగా ఉంటుంది. ఈ కార్యక్రమాలలో నిర్దిష్ట ఉత్పత్తి వర్గాలకు వర్తించే అన్ని ప్రమాణాలకు ఒకే-పాయింట్ రిఫరెన్స్‌గా ఉపయోగపడే ఫుడ్-ఓ-కోపోయా, ఫుడ్ కేటగిరీ వారీగా మోనోగ్రాఫ్‌ల సమగ్ర సేకరణపై చర్చ ఉంటుంది.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. 'పవర్' కట్ ఖాయం : మంత్రి పువ్వాడ





ఖమ్మం, జులై 18: (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మొట్టమొదటగా చేసేది 24 గంటల విద్యుత్ కోత విధిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం గ్రామంలో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎకరం భూమిని తడిపేందుకు గంట, మూడెకరాలకు మూడు గంటల కరెంటు సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడన్నారు.

రేవంత్ వ్యాఖ్యలు రైతులను హేళన చేసే విధంగా ఉన్నాయన్నారు. మూడు గంటల విద్యుత్ అంటూ అన్నదాతల జీవితాలను ఆగం చేసేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌ను బొందపెడితేనే రైతాంగం బాగుపడుతుందన్నారు. రైతులను కష్టపెట్టిన వారు బాగుపడినట్లు చరిత్రలోనే లేదన్నారు.

దమ్ముంటే రైతులకు మూడు గంటల కరెంటు ప్రతిపాదనను మ్యానిఫెస్టో లో పెట్టి వచ్చే ఎన్నికల్లో ఓట్లడిగేందుకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, వీ.వెంకటాయపాలెం సర్పంచ్ రావెళ్ల మాధవి, ఎంపీటీసీ యరగర్ల హనుమంతరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తొలుపునూరి దానయ్య, బీఆర్ఎస్ నాయకులు కుతుంబాక నరేశ్, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

## అమ్మో! కిలాడి'లేడీ'..8 మందితో ప్రేమవివాహం

చెన్నై జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); సామాజిక మాధ్యమాల ఆధారంగా తన అందచందాలను విస్తృతంగా ప్రచారం చేసుకున్న ఓ యువతి... ధనవంతుల బిడ్డల్ని ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపింది... ఆనక వారిని పెళ్లి చేసుకుని మూడు నాలుగు నెలల పాటు కాపురం చేసి, వారి ఇంట్లో వున్న నగలు, నగదుతో ఉడాయించేది.. ఇలా మొత్తం ఎనిమిదిమందిని వివాహం చేసుకున్న ఓ యువతి గుట్టు.. చివరగా భర్త అయిన వడ్డీ వ్యాపారి పోలీసులను ఆశ్రయించడంతో రట్టయింది. పోలీసులు ఆమె కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి... సేలం జిల్లాకు చెందిన బ్యూటీషియన్ రషీదా వివిధ పేర్లతో ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, ట్విట్టర్ ఖాతాలు తెరచి, ధనవంతులైన యువకులతో చాటింగ్ జరిపేది. ఆమె ఛాటింగ్‌కు, అందాలకు యువకులు ముగ్ధులయ్యేవారు. ఆ తర్వాత రషీదా ప్రేమ పేరుతో వారిని ముగ్గులోకి దింపేదీ. అనంతరం పెళ్లి చేసుకుని, వారి ఇళ్లకు వెళ్లిన రషీదా.. మూడు నాలుగు నెలల్లో వారి గుట్టంతా తెలుసుకుని వారి నగలు, నగదుతో ఉడాయించేది. ఎం. చెట్టిపట్టికి చెందిన మూర్తి (30) అనే ఫైనాన్స్ కంపెనీ యజమానిని తాజాగా రషీదా బుట్టలో వేసుకుంది. మార్చి 30న ఓమలూరు శివాలయంలో ఇరువురూ రహస్యంగా పెళ్ళి చేసుకున్నారు. మూడు నెలలు అతడితో కాపురం చేసిన రషీదా ఈనెల 5వ తేదీన ఇంట్లో వున్న లక్షలాది రూపాయల విలువ చేసే నగలు, నగదుతో మాయమైపోయింది. ఈ విషయమైన మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు జరిపిన విచారణలో రషీదాను పెళ్లి చేసుకోవడం కోసం మూర్తి తన భార్యకు విడాకులు ఇచ్చాడని తేలింది. ఇదే విధంగా తుడియలూరు మహిళా పోలీసుస్టేషన్ లోనూ రషీదాపై సత్యగణేష్ అనే యువకుడి భార్య ఫిర్యాదు చేసింది. తన భర్తను ప్రేమ వివాహం చేసుకున్న రషీదా నగలు, నగదు దోచుకెళ్ళిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఫిర్యాదులపై కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ జరపగా, రషీదా ధనవంతులైన మరో ఆరుగురు యువకులను కూడా ప్రేమించి పెళ్ళి చేసుకుని నగలు, నగదుతో ఉడాయించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం పరారీలో ఉన్న రషీదా కోసం సేలం పోలీసులు గాలిస్తున్నారు.

## ఈటీ హెచ్‌ఆర్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ అవార్డులు 2023 గెలుచుకున్న ఎన్‌టీపీసీ





న్యూఢిల్లీ, జులై 18:ప్రతిష్ఠాత్మకంగా భావించే 'ఎకనమిక్ టైమ్స్ (ఈటీ) హెచ్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ అవార్డులు 2023'ను ఎన్‌టీపీసీ గెలుచుకుంది. "అభ్యాసం, నైపుణ్యాభివృద్ధిలో ఏఐ/ఏఆర్/వీఆర్ అత్యుత్తమ వినియోగం", "అధునాతన సంస్థాగత అభ్యాస కార్యక్రమం రూపొందించడంలో అత్యుత్తమ పురోగతి" అంశాల్లో ఈ పురస్కారాలు అందుకుంది. ఎన్‌టీపీసీ డైరెక్టర్ (హెచ్‌ఆర్) శ్రీ దిలీప్ కుమార్ పటేల్, ఈ నెల 13న గురుగావ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌టీపీసీ తరపున అవార్డులు స్వీకరించారు.

అభ్యాసం & అభివృద్ధిలో (ఎల్‌డీ) వర్చువల్ రియాలిటీ (వీఆర్) వంటి అత్యాధునిక సాంకేతికతల వినియోగం కోసం ఎన్‌టీపీసీ చేస్తున్న కృషికి ఈ అవార్డులు ప్రతిబింబాలు. వర్చువల్ రియాలిటీ ఆధారిత శిక్షణనిచ్చే 'ఇగురు' వంటి ఎల్‌డీ కార్యక్రమాల ద్వారా ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడంలో ఎన్‌టీపీసీ నిబద్ధతను అవి నిదర్శనంలా నిలుస్తాయి. జీపీఐలెర్న్, ఫ్యూచర్‌స్కిల్స్ కోర్సులు, సమర్థ్ మాడ్యూళ్ల వంటి ఇతర వినూత్న శిక్షణ కార్యక్రమాలను కూడా ఎన్‌టీపీసీ అమలు చేస్తోంది.

జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో వివిధ ప్రతిష్ఠాత్మక వేదికలు గుర్తించిన ప్రగతిశీల, ఉత్తమ హెచ్‌ఆర్ పద్ధతులను ఎన్‌టీపీసీ అవలంబిస్తోంది. ఈసీవో (యూపీఎల్) & ఈడీ (హెచ్‌ఆర్) శ్రీ సీతల్ కుమార్, జీఎం (పీఎంఐ) శ్రీమతి రచన సింగ్ భాల్, జీఎం (ఆర్ఎల్ఐ) శ్రీ ఎ.కె.త్రిపాఠి, ఇతర సీనియర్ అధికారులు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐఎంఈలో ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ర్యాంకులు, పతకాలు



కరీంనగర్, జులై 18: (నేటినిజం ప్రతినిధి): ఇండియన్ మాథ్స్ ఒలంపియాడ్ లో కరీంనగర్ ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీ పరీక్షల గురించి తెలుసుకోవల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని సూచించారు. విద్యార్థులకు కావల్సిన వనరులను, పరికరాలను సకాలంలో అందించాలని, తద్వారా వారు ఉత్తమంగా తీర్చిదిద్దపడతారని చెప్పారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు గణితంలో మక్కువ కలిగేలా ప్రోత్సాహకాలను అందిస్తున్నామని తెలిపారు. గణితం ద్వారా రోజువారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చని, పలు సమస్యలను సులభంగా ఎదురుకోవడమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరగతిన తెలుసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఇండియన్ ట్యాలెంట్ ఒలంపియాడ్ వారు నిర్వహింపబడిన ఇండియన్ మ్యాథ్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి పి. శ్లోక, 7వ తరగతి, కె. ఆశ్మిత, 9వ తరగతి, వి. శ్రేయాస్ రెడ్డి, 10వ తరగతి, బంగారు పతకాలు సాధించారన్నారు. జె. హన్సిక రావు, 9వ తరగతి, కె. సాయి జస్వంత్ రెడ్డి, 10వ తరగతి రజత పతకాలు సాధించారని తెలిపారు. ఎ. హర్ష 8వ తరగతి, కృష్ణ చైతన్య, 9వ తరగతి, బి. లిఖిత్సాయి, 10వ తరగతి కాంస్య పతకాలు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు పుష్ప గుచ్ఛాలను అందజేసి, భవిష్యత్లో మరిన్ని అద్భుత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స మన ప్రాథమిక బాధ్యత : సాయి చౌదరి




వికారాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏదైనా అనుకోని సంఘటన, ఆకస్మాత్తుగా రుగ్మతతో రోగికి చికిత్స అవసరమైనప్పుడు శిక్షణ పొందని సాధారణ వ్యక్తులు చేసే తొలి ఆరోగ్య సేవే ప్రథమ చికిత్స, అత్యంత అమూల్యమైన వేళలో ప్రథమ చికిత్స చేయడం వల్ల ప్రాణాలు కాపాడిన వారమవుతామని ప్రథమ చికిత్స మన ప్రాథమిక బాధ్యతగా భావించాలని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి సల్బత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి మాట్లాడుతూ ప్రమాద వేళలో తల తిప్పుకుని వెళ్ళకండి, తొలిసాయనీని అందించండని రోగికి ఎంత త్వరగా చికిత్స అందితే, కోలుకునే సమయంలో వచ్చే రికవరీ సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అందువల్ల అత్యవసర సమయాలలో ప్రథమ చికిత్స అందజేసి రోగిని దగ్గరలో ఉన్నటువంటి ఆస్పత్రికి తరలించడం మంచిదని, ప్రాథమిక చికిత్స అందించడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ఎదుటి వ్యక్తికి అత్యవసర సమయాలలో ప్రథమ చికిత్స చేయడం ఎంతో అవసరం అని అన్నారు. ప్రథమ చికిత్సలు ఏ, బి, సి, డి లకు ప్రాధాన్యత ఉన్నదని ఇతర ప్రక్రియలో ఏ బి సి డి లు అంటే ప్రాథమిక అంశాలు కానీ ప్రథమ చికిత్సలో ఏ అంటే ఎయిర్ వే - గాలి పీల్చే మార్గంలో అవాంతరం లేకుండా చూడటం, బి అంటే బ్రీతింగ్ - శ్వాస సరిగ్గా తీసుకునేలా చూడటం, సి అంటే సర్క్యులేషన్ అంటే రక్తస్రావం అవుతుంటే ఆపి రక్త ప్రవాహ వ్యవస్థ సక్రమంగా జరిగేలా చూడటం, డి అంటే డెడ్లీ బ్లీడింగ్ ప్రాథమిక చికిత్సలో ఇవి చాలా ముఖ్యమైనవని సాయి చౌదరి అన్నారు. సాయి చౌదరి ప్రథమ చికిత్స విశిష్టతను తెలియజేస్తూ ఈ ప్రక్రియలో మూడు 'బి' లను గమనించాలని అవి బ్రీతింగ్, బ్లీడింగ్, బోన్స్ శ్వాసక్రియ అయ్యేలా చూడటం రక్తస్రావాన్ని అరికట్టడం, ఎముకలకు ప్రమాదం జరిగిందేమో పరిశీలించటం ఇవే ప్రథమ చికిత్సలోని బేసిక్ లైఫ్ సపోర్ట్ అంశాలు అని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి అన్నారు. ఈ కార్యక్రమనకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, సత్బల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజల భద్రతపై కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ రక్షణ చర్యలు




రాజన్న సిరిసిల్ల, జులై 18:(నేటనిజం ప్రతినిధి): వర్ష ప్రభావం వల్ల 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ ప్రజల భద్రతపై మంగళ వారం రక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వర్షాన్ని కూడా లెక్కచేయ కుండా వార్డులో ఇంటింటికీ తిరుగుతూ పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. వర్షాల వల్ల ఇంట్లోకి పాములు, ఇతర కీటకాలు రాకుండా చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బందితో ఎవార్డులో ఉన్నపిచ్చి మొక్కలను తొలగింపజేశారు. దీంతో వార్డు ప్రజలపై భద్రతపై చేస్తున్న కృషిపై కౌన్సిలర్ అజయ్ ని వార్డు ప్రజలు అభినందించారు.

# 28 మారుమూల గ్రామాల్లో కరీంనగర్ సహారా బైతుల్ ఇందాద్ సేవలు

-అధ్యక్షుడు హాఫీజ్ జాకీర్ జలీల్ వెల్లడి



కరీంనగర్, జులై 18: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని ప్రముఖ ఇస్లామిక్ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన సహారా బైతుల్ ఇందాద్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 28 గ్రామీణ ప్రాంతాల్లో సేవలను విస్తృతంగా అందిస్తున్నట్లు సహారా బైతుల్ ఇమ్దాద్ అధ్యక్షుడు హాఫీజ్ జాకీర్ జలీల్ వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని 28 గ్రామాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ మత గురువులకు నెలవారీగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి సాయాన్ని దాతల సహకారంతో, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో బాధ్యతయుతంగా చేస్తున్నామన్నారు. దాతలు స్పందించి సహారా బైతుల్ ఇందాద్ స్వచ్ఛంద సేవా సంస్థకు ఆర్థిక తోడ్పాటునందించి, అండగా నిలవాలని కోరారు. మీరిచ్చే ఇతోధిక ఆర్థిక సాయంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మరిన్ని మారుమూల గ్రామాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లకు నెలవారీ గౌరవ వేతనం అందించేందుకు సంస్థ ముందుకు తీసుకువెళ్లిన వారు అవుతారని ఆకాంక్షించారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అగ్రవర్ణ పేదలకు మరిన్ని సేవలు

- కేంద్ర మంత్రి రామదాసు అత్త వాలేను కలిసిన ఐపిసి నేతలు

హైదరాబ్నాద్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మినిస్టర్ రామదాసు అత్త వాలే హైదరాబాద్ వచ్చిన సందర్భంగా టూరిజం ప్లాజాలో కె. బి శ్రీధర్ జాతీయ అధ్యక్షుడు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ వేల్పూరి శ్రీనివాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ దేవి సంఘ సేవకురాలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వం ద్వారా మరిన్ని సేవలు అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు

# కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

-కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలేను కలిసిన జేరిపోతుల పరశురామ్

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలేను అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ కలిసిన విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా హరిత ప్లాజాలో రాజ్య సభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తో కలిసి వినతి పత్రం సమర్పించారు. దీని పై మంత్రి స్పందిస్తూఇది న్యాయమైన డిమాండ్ పార్లమెంట్ తో మాట్లాడతానని కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేనేలేదు 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్ప కూలినప్పుడు రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ ఒకటిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పాలన చేస్తున్న ప్రజా ప్రతినిధులారా పార్లమెంటులో ఈ అంశంపై మాట్లాడకపోతే ప్రజా ప్రతినిధులపై ప్రజాపూరు తప్పదని హెచ్చరించారు జులై 26న ఢిల్లీ వెళ్దాం రండి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేంతవరకు యుద్ధం చేద్దాం రండి ఢిల్లీలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ కొల్లి నాగేశ్వరరావు జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఎరుకల మహేందర్ గౌడ్ ఇడపాక సురేష్ నర్రా ప్రవీణ్ కోడిదల నరేష్ జేరిపోతుల ప్రశాంత్ ఘనపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు

# 19న బియ్యం, గోధుమలకు ఈ-వేలం

అమరావతి, జులై 18: బియ్యం, గోధుమలు ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (డొమెస్టిక్) ఈ- వేలంను ఈనెల 19న నిర్వహించనున్నట్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి సోమవారం తెలిపారు. గోధుమలు, బియ్యం రిటైల్ ధరలలో ద్రవ్యోల్బణ ధోరణిని స్థిరీకరించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. 1,400 మెట్రిక్ టన్నుల గోధుమలు, 7,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఈ వేలంలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మిల్లర్స్, ఉత్పత్తి దారులు ఈ వేలంలో పాల్గొనేందుకు డబ్ల్యాడబ్ల్యాడబ్ల్యా డాట్ వీఏఎల్యుఈజెయుఎన్సిటిఐఓఎన్ డాట్ ఇన్.ఎఫ్సీఐ ఎం-జంక్షన్ను సంప్రదించాల్సిందిగా సూచించారు

# విద్యుత్ లాగ్బుక్పై సీఎండీ ప్రభాకర్ రావు ఎందుకు సీజ్ చేసారు

- బీఆర్ఎస్ వాళ్లు బరితెగించి మాట్లాడుతున్నారు
-బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డ రేవంత్ రెడ్డి

హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: " 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం.. 20 వేల మిలియన్ యూనిట్లు అంటే 2 వేల కోట్ల యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇంత విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సంవత్సరానికి రూ.16,500 కోట్లు ఖర్చు చూపిస్తోంది. కానీ 24 గంటలు ఇవ్వకుండా 8 నుంచి 11 గంటలే ఇస్తున్నారు. ఒక్కొక్క దగ్గర ఒక్కో విధంగా విద్యుత్ ఇస్తున్నారు. ఆ లెక్కల రూ.8 వేల కోట్ల చిల్లర మాత్రమే విద్యుత్ కొనుగోలుకు ఖర్చవుతుంది. ప్రతి సంవత్సరం రూ.16 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చులు చూపింది. మరి దాదాపు రూ.8 వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయి" అని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 24 గంటల పేరిట ఖర్చు చూపిస్తున్నారు. కానీ ఇవ్వడం లేదు. మరి రూ.8 వేల కోట్లు ఎక్కడికిపోతున్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. రేవంత్ రెడ్డిని తిట్టకుండా వారికి తెల్లారడం లేదు.. చీకటవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు.

వ్యవసాయానికి 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోత విధిస్తారంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంపై టీపీసీసీ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్, లాగ్బుక్పై సీఎండీ ప్రభాకర్ రావు స్వయంగా మాటదాటవేశారంటూ జనవరి 30, 2023 నాటి ఓ పేపర్ క్లిప్పింగ్ని రేవంత్ రెడ్డి మీడియా ముందు చూపించారు. ఆ వార్తలోని వివరాలను విలేకరులకు చదివి వినిపించారు. లాగ్బుక్పై జర్నలిస్టులు ప్రశ్నిస్తే సీఎండీ మాట దాటవేశారని, పంటలు ఎండిపోవడం లేదంటూ సీఎండీ ప్రభాకర్ రావు అన్నారని రేవంత్ ప్రస్తావించారు. వ్యవసాయానికి అవసరమైన మేరకే విద్యుత్ ఇస్తున్నామని, సింగిల్ ఫేజ్ కరెంట్ ఇస్తున్నామని, అవసరమైన చోట మాత్రమే 3 ఫేజ్ కరెంట్ ఇస్తున్నామని స్వయంగా సీఎండీనే చెప్పారంటూ బీఆర్ఎస్పై ఎదురుదాడికి దిగారు. వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ మోటార్లు ఉండవని, 3 ఫేజ్ల మోటార్లు ఉంటాయని రేవంత్ అన్నారు. దీనినిబట్టి చాలా స్పష్టంగా వ్యవసాయానికి అవసరమైన మేరకే విద్యుత్ని ఇస్తున్నట్టు సీఎండీ ప్రభాకర్ రావే చెప్పారు కదా అని మండిపడ్డారు. అమెరికాలో, తెలంగాణలో తాను ప్రస్తావించింది ఈ విషయాలేనని రేవంత్ అన్నారు.

తాము 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, కాంగ్రెస్ వాళ్లు వస్తే అది రద్దవుతుందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నిరసన తెలపమని, ఆ తర్వాత రైతు వేదికల్లో చర్చ పెట్టాలంటూ బీఆర్ఎస్ వాళ్లు బరితెగించారని రేవంత్ అన్నారు. 3 గంటల కరెంట్ కావాలా? 3 పంటలు కావాలా? అని చర్చించమంటూ పార్టీ రాష్ట్రస్థాయి కార్యక్రమానికి పిలుపునిచ్చిందని విమర్శించారు. ఇన్నాళ్లూ 24 గంటల విద్యుత్ ఇస్తున్నామంటూ బుకాయిస్తూ వచ్చారని, అందుకే ఈ మీడియా సమావేశంలో రెండు ప్రధానాంశాలను వెల్లడిస్తున్నానని వివరణ ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇవ్వాలంటే 3 ఫేజ్ కరెంట్ ఇవ్వాలన్నారు. ఇక రెండవది.. తెలంగాణలో విద్యుత్ కొరత తీర్చడానికి కొత్తగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం ద్వారా శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తామని కేసీఆర్ శాసన సభలో పెద్ద ఎత్తున ఉపన్యాసాలు ఇచ్చి ప్రజల్ని రంజింపజేశారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్పై, బీఆర్ఎస్ అవినీతిపై ప్రజల్లో చర్చ కొనసాగుతోందని హెచ్చరించారు.

# రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ఫైర్

-సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలు దగ్ధం



రాజన్న సిరిసిల్ల, జులై 18:(నేటినిజం ప్రతినిధి): ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు. మంగళవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీల దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు టైర్ పై పెట్రోల్ పోసి, ఫ్లెక్సీలు దహనం చేశారు. ఈ సందర్భంగా

అది శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ మితిమీరిన అహంకారంతో రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. దేశంను ఐక్య మత్యం చేసే రాహుల్ గాంధీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆనాడు వ్యవసాయం అంటే దండుగ అనే చంద్రబాబు నాయుడు పక్కన ఉందని సీఎం కేసీఆర్ కాదా అని నిలదీశారు. సీఎండీప్రభకార్ రావు స్వయంగా వేములవాడ లో 24 గంటలపై క్లారిటీ ఇవ్వలేదని గుర్తు చేశారు. మొన్నటి వరకు పంటలు కొనక రైతులను ఇబ్బంది పెట్టింది బిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. మంత్రి కేటీఆర్ వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారం శ్రీనివాస్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తుమ్ మధు, చిలువేరి శ్రీనివాస్ గౌడ్, సూగురి లక్ష్మీ నాగభూషణం, తోట లహరి, ఎర్రం రాజు, నాగుల విష్ణు, సోయినేని కరుణాకర్, లింగంపల్లి కిరణ్, మెండే రాజు, నాగుల మహేష్, ఖమ్మం గణేష్, కోలాకాని రాజు, మామిడాల శ్రీకాంత్, తంగేళ్ల గణేష్, మరి పెల్లి రోజు, తదితరులు ఉన్నారు.

# గ్రీన్ ఇండియా చాలెంజ్లో భాగంగా కమిషనేరేట్లో మొక్కలు నాటిన పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు




కరీంనగర్, జులై 18: (నేటినిజం ప్రతినిధి): గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మంగళవారం నాడు కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో పోలీస్ కమిషనర్ ఏల్ సుబ్బారాయుడు మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు శ్రీ సంతోష్ కుమార్ గారు చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి మేలు చేకూర్చుతుందని అన్నారు.

కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. మానవ సమాజానికి ఆధారమైన మొక్కల పెంపకం పై అన్ని వర్గాల ప్రజలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరునిపై ఉందని చెప్పారు. మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించుకోవాలల్సిన బాధ్యత ను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని చెప్పారు. మొక్కల సంరక్షణ భాధ్యను అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వీకరించాలని సూచించారు

. ఈ కార్యక్రమంలో డిసిపి (శాంతిభద్రతలు) ఎస్ శ్రీనివాస్ అడిషనల్ డిసిపి (సిఏఆర్) ఎం భీం రావు, ఎసిపి సి ప్రతాప్, ఆర్ఐ లు సురేష్, మురళి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కో - ఆర్డినేటర్ సతీష్ లతోపాటుగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉంటాం.. మేడ్చల్,మల్కాజిగిరి రైతుల తీర్మానం



హైదరాబాద్, జులై 18:ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉంటామని మేడ్చల్, మల్కాజిగిరి రైతులు తీర్మానం చేశారు. ఈమేరకు మంగళవారం మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మానం ప్రతిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కి అందజేశారు. తామంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉంటామని రైతులు పేర్కొన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, అందుబాటులో ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధరలు అందిస్తున్న ముఖ్యమంత్రికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ఉచిత విద్యుత్పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి వ్యాఖ్యలను నిరసనగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్గడి మలక్పేటలో మంగళవారం రైతు వేదిక సభను నిర్వహించి రైతులకు మద్దతు తెలిపారు. రైతు వ్యతిరేకి రేవంత్రెడ్డి ఉచిత కరెంట్ పై చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. రైతుల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు ఖాయమని అన్నారు. ఇటీవల అమెరికాకు వెళ్లిన రేవంత్రెడ్డి అక్కడ ఎన్ఆర్ల వద్ద ముష్టి ఎత్తుకున్నాడని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక పేరిట డబ్బులు దోచుకుని పార్టీని విడిచి పారిపోవడం ఖాయమన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు ఛీ కొడతారని అన్నారు. ఎంపీగా ఉన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అభివృద్ధి చేయలేని రేవంత్రెడ్డి రాష్ట్రానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. రైతుల కష్టాలు తెలియని రేవంత్ ఉచిత విద్యుత్పై మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

రైతులకు అండగా సీఎం కేసీఆర్

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా నిలబడుతారని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసేందుకు 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దినట్లు చెప్పారు.

రైతుల కష్టాలను గుర్తించిన కేసీఆర్ వ్యవసాయసాగుకు కల్పించిన సౌకర్యాలను అందిపుచ్చుకుని పంటలు పండిస్తుంటే కాంగ్రెస్ నాయకులకు కళ్లు మండుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే చీకటి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి, ఎంపీపీ ఎల్లూబాయి, జడ్పీటీసీ అనిత, సర్పంచ్ వనజ శ్రీనివాస్రెడ్డి, ఎంపీటీసీ ఇందిరా, మద్దుల శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.